# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 19, డిసెంబర్ 2025 | 16 పేజీలు




16లో..

## యూరియా పంపిణీలో పారదర్శకత

- యూరియా బుకింగ్‌కోసం ప్రత్యేక మొబైల్‌యాప్

- ఇంటినుంచే యూరియా బుకింగ్

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



2 లో..

# చిట్ ఫండ్ కంపెనీ డిపాజిట్‌లకు.. ఢిల్లు

అడ్డగోలుగా విత్ డ్రాలు

ఏకంగా 3.50 కోట్లకు ఎసరు...

ఇష్టం వచ్చినట్లు డిస్ట్రిక్ట్ రిజిస్టార్ తీరు...

విత్ డ్రా సభ్యుల వివరాలు గొప్యం

5 ఏండ్ల కింద దరఖాస్తు చేసుకున్న డబ్బులు ఇచ్చే నాధుడు లేదు

హన్మకొండ బ్యూరో, డిసెంబర్ 18, ప్రభాతవార్త

హన్మకొండ జిల్లాలో చిట్ ఫండ్ ల బాగోతం విధితమే. ఎంతో కష్టం తో భవిష్యత్ కోసం రూపాయి, రూపాయి పోగుచేసుకొని చిట్ ఫండ్ లో డబ్బులు దాచుకుంటే దాదాపు అన్ని చిట్ ఫండ్ కంపెనీ లు సభ్యులకు తోకరా ఇచ్చి న సంగతి నగర ప్రజలకు తెలిసిందే.ఇప్పుడు ఇదే చిట్ ఫండ్ కంపనీలు ఒక కొత్త మార్గం ఎంచికున్నారు.ఒక కొత్త చిట్టీ స్థానం లో కొంత నగదు చిట్స్ రిజిస్టర్ కార్యాలయం లో డిపాజిట్ చేస్తారు.అట్టి డబ్బులు చిట్స్ కంపెనీ దివాలా తీస్తే చిట్టి సభ్యులకు ఏంతో కొంత న్యాయం చేయచ్చు.గత 5సంవత్సరాలనుండి హన్మ కొండ జిల్లాలో ఎన్నో చిట్ ఫండ్ కంపెనీ లు మూత పడ్డాయి.అందులో ఒక ప్రముఖ చిట్ ఫండ్ యాజమాన్యం ఎలగైన డిపాజిట్ డబ్బులు ఛేజిక్కిచ్చు కోవాలి అని మాస్టర్ ప్లాన్ వేసింది. చిట్ సభ్యులకు బదులు కొత్త వారికి చోటు.... అస్సలు చిట్టి సభ్యులు కానీ వారిని చిట్టి సభ్యులుగా చిత్రికరించి డబ్బులు డ్రా చేస్తున్నారు అని విమర్శలు వెలువెత్తు తున్నాయి.

చిట్ ఫండ్ కంపెనీ లో పనిచేసే ఉద్యోగులు పేర్లు పెట్టి ఎకంగా 3.50 కోట్లు విత్ డ్రా చేసినట్లు సమాచారం.గురువారం వార్త ప్రతినిధి హన్మకొండ డిస్ట్రిక్ రజిస్టర్ బి. ప్రవీణ్ కుమార్ ను వివరాలు అడిగితే తలా తోక లేని పేర్లు చెప్పి కార్యాలయం నుండి వెళ్లి పోయారు.అట్టి చిట్ ఫండ్ కంపెనీకి



2 లో..

# లక్ష్మణరేఖ వెనుక మర్మమేంటి..?

-రోడ్డుకు ఇరువైపుల వైట్‌పెయింట్‌తో లక్ష్మణరేఖ

-ట్రాఫిక్ రూల్స్ మూడు రోజుల ముచ్చటేనా..!

-గతం మాదిరిగానే ట్రాఫిక్ ఉల్లంఘన

-పోలీసుల కనుసైగల్లోనే ట్రాఫిక్ ఉల్లంఘన జరుగుతుందా..!

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటిలో ట్రాఫిక్ నిబందనలకు అడ్డుకట్ట వేయకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని వారు వాపోతున్నారు. గతంలో పోలీసులు ట్రాఫిక్ వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని రోడ్డుకు ఇరువైపుల తెల్లటి పెయింట్ (లక్ష్మణరేఖ)తో గీత గీసి గీత దాటితో తగిన మూల్యం చెల్లించు కోవాల్సివస్తుందని సంబందిత అధికారులు హుకుం జారీచేసిన విషయం తెలిసిందే. వారు జారీ చేసిన హుకుం మూడు రోజుల ముచ్చటేనన్నట్లుగా యదావిదిగా వాహనదారులు తమ వాహనాలను నడిరోడ్డుపై ఇష్టానుసారంగా నిలిపి ప్రజలకు ఇబ్బందులను కలుగ జేస్తుంటే సంబందిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

పోలీసులు గేసిన లక్షణరేఖ దాటి మరి రోడ్డుపై వాహనాలను నిలుపినా సంబందిత అధికారులు పట్టించుకోకపోవడంలో మర్మం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డుపై వాహనాలను నిలుపడం వలన వచ్చిపోయే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు సంబందిత పోలీస్ అధికారుల ఎదురుగానె వాహనాలు రోడ్డుపై నిలిపి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో చార్జ్ తీసుకున్న కొందరు అధికారులు



16 లో..

# సర్పంచి ఎన్నికలు విజయవంతం

కలెక్టర్ రాహుల్‌శర్మ నిరంతర పర్యవేక్షణతో విజయవంతంగా ముగిసిన పంచాయితీ ఎన్నికలు

జిల్లాలో పంచాయితీ ఎన్నికల సక్సెస్‌లో కీ రోల్ పోషించిన రాహుల్‌శర్మ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 18:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించిన

## చిట్ ఫండ్ కంపెనీ డిపాజిట్‌లకు చిల్లు

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధించిన డిపాజిట్ డబ్బులు దాదాపు 13 కోట్లు ఉన్నాయని ఒక్కసారి, లేదు 8కోట్లు అని మరోసారి పొంతన లేకుండా సమాధానం చెప్పారు. బుధవారం 37 మంది సభ్యులకు డబ్బులు ఇచ్చినట్లు తెలుపగ, చిట్ రిజిస్టర్ మాత్రం 25 మందికి ఇచ్చినట్లు తెలిపారు. పొంతన లేని సమాధానం..జిల్లా రిజిస్టర్, చిట్ రిజిస్టర్, ఒక రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉద్యోగి ముగ్గిరి మధ్య పొంతన లేని సమాధానం చెప్తున్నారు. మొత్తం 53 మంది సభ్యులు ధరకాస్తూ చేసుకున్నారు. అందులో 37మంది సభ్యులు నగదు తీసుకున్నా రని మిగిలిన 16మందికి ఇస్తున్నట్లు వారు తెలిపారు. 25 లక్షల చిట్టి మొత్తం కట్టిన డబ్బులు ఇవ్వలేదు.. వంగరి అశోక్ కుమార్ 2018 లో 25 లక్షల చిట్టీ కట్టి డబ్బులు మొత్తం కట్టిన నాకు చిట్ ఫండ్ కంపెనీ యాజమాన్యం చేతులెత్తేసింది అని, అప్పుడే దాదాపు 5సంవత్సరాలనుండి నుండి డిస్ట్రిక్ట్ రిజిస్టర్ కారలయం చుట్టూ తిరుగుతున్న అని వాపోతున్నాడు.నన్ను కాదని వేరే వారికి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించే మీకు కూడా ఇస్తాం అని ఇప్పుడు అనడం వెనుక అర్థం గమనార్హం. అస్సలు వీళ్లు ఎవరు..?. ఇటీవల 3 కోట్లు డబ్బులు డ్రా చేసిన వారు అస్సలు ఎవరినేది ప్రశ్న.కేవలం పేర్లు చెప్పి ఎలాంటి వివరాలు ఇవ్వకుండా సమాచారం దాచిపెట్టడం అస్సలు అంతు చిక్కని ప్రశ్న గా మారింది.వారి వివరాలు ఇలా ఉన్నాయి.

1.బీరం ఏడుకొండలు, 2.అడలూరి మోహన్ రావు, 3.అజయ్ కుమా, 4.ఆదిలక్ష్మి, 5.అంకిరెడ్డి, 6.రమేష్, 7.మోదమ్ రవి, 8. మోతే రెడ్డి, 9. పేరాల విజయలక్ష్మి 10. అను11. సుధాకర్

12. రమేష్13. ప్రదీప్ చందర్14. ఆనంద్ కుమార్15. వడ్లకొండ శ్రీనివాస్16. లింగమూర్తి17. కుమార్18. రవీందర్19. శ్రీహరి20. శ్రీకాంత్ రావు21. దేవేందర్ రావు22. రివతి23. కళింగ రావు24. ప్రహబ్ది25. హిమబిందు.ఇలా కేవలం పేర్లు ఇచ్చి మిగిలిన సమాచారం దాచి పెట్టారు.దీంతో అందరికి విత్ డ్రా ల వెనుక ఏదో ఉందనే అనుమానం తలెత్తుతుంది.

## లక్ష్మణరేఖ వెనుక మర్మమేంటి..?

(మొదటి పేజీ తరువాయి..)

కొత్తలో హడావిడి చేసి కొన్ని రోజుల పాటు ట్రాఫిక్ నిబంధనలను సక్రమంగా నడిపిస్తూ ప్రజల మన్ననలు పొందారు. ఆ తర్వాత గతంలో మాదిరిగా ట్రాఫిక్‌ను పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాఫిక్‌ను నియంత్రించాలని ప్రజలు కోరుకుంటున్నారు. సంబంధిత అధికారులు ట్రాఫిక్‌కు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే..

# పాల ఉత్పత్తులతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలవాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### ప్రణాళికాబద్ధంగా ఇందిరా మహిళా డెయిరీ

### పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం

### ఇందిరా మహిళా డెయిరీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సీఎం



ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త:

ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళికా శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు గురువారం హైదరాబాద్ నుంచి ఇందిరా మహిళా డెయిరీపై సెర్ప్ సీఈఓ దివ్య, ఎన్.ఆర్.ఎల్.ఎం. బృందం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం, వరంగల్ హన్మకొండ జిల్లా కలెక్టర్లతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న పాల కొరతను తగ్గిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ఇందిరా మహిళా డెయిరీ పని చేస్తుందని, రాబోయే 3 సంవత్సరాలలో 20 వేల మంది మహిళలు భాగస్వామ్యం అయ్యేలా ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ప్రణాళికను తయారు చేసామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 27 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పాల ఉత్పత్తి, సేకరణ, చిల్లింగ్, సేల్స్, మార్కెటింగ్ రంగాల్లో బాగా పని జరిగేలా నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మధిర పరిధిలో 200 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలు మాత్రమే కాకుండా పన్నీర్, కోవా, నెయ్యి, స్వీట్స్ వ్యాపారం చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం క్రింద 80 గ్రామాలలో 3200 మహిళలను ఎంపిక చేసి 80 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, రోజుకు 16 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, 5 వేల లీటర్ల సామర్థంతో చిల్లింగ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. 4 రిటేల్ కేంద్రాలతో పాలు, పాల ఉత్పత్తుల విక్రయం ప్రారంభించి, క్రమ పద్ధతిలో ఆ సంఖ్యను 10 కు పెంచాలని అన్నారు. లబ్దిదారులకు పాడి పశువుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నాణ్యమైన పశువులను లబ్దిదారుల ఆమోదంతో కొనుగోలు చేయాలని, పాడి పశువుల కొనుగోలుకు ప్రత్యేక అధికారులను కేటాయించాలని అన్నారు. సెర్ప్ సీఈఓ దివ్య మాట్లాడుతూ.. నాణ్యమైన పశువుల కొనుగోలు, పాల ఉత్పత్తి వ్యాపారంలో నైపుణ్యత ఉన్న అధికారులను ఎంపిక చేసి ఇందిరా మహిళా డెయిరీలో నియమించనున్నట్లు తెలిపారు. రిటేల్ సెంటర్, బి.ఎం.సి. సెంటర్, పాల సేకరణ కేంద్రాల నిర్వహణ అనుగుణంగా అవసరమైన సిబ్బంది నియామకంపై దృష్టి సారించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..

జిల్లాలో ఇప్పటివరకు 125 మంది లబ్దిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేసామని, రోజుకు ఒక పశువు సరాసరి 6 లీటర్ల మేర పాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మధిర ప్రాంతంలోని ప్రతి మండలంలో బి.ఎం.సి. యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని, ఎర్రుపాలెంలో పాల సేకరణ జరుగు తుందని, మిగిలిన 4 మండలాల్లో బి.ఎం.సి. ఏర్పాటులో చిన్న చిన్న పనులు చేయవలసి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన పాడి పశువులను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేసి లబ్దిదారులకు అందించనున్నామని, మొదటి విడత వచ్చిన ఫలితాలను క్రోడీకరిస్తూ రెండవ విడత కొనుగోలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు 40 వేల పాడి పశువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని, దీనికి సంబంధించి రాష్ట్రం నుంచి గైడెన్స్ కావాలని అన్నారు. తక్కువ ధరకు మంచి నాణ్యమైన పశువుల కొనుగోలు ప్రక్రియ కీలకంగా ఉందని అన్నారు. పాల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు, పశువుల కొనుగోలు సమాంతరంగా జరగాల్సి ఉందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

ఖమ్మం డిసెంబర్ 18, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో కారేపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్

కారేపల్లి,డిసెంబర్ 18 ప్రభాతవార్త



కారేపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ఐ) దౌలూరి శుభకామేశ్వరి దేవి ఏసీబీ వలలో చిక్కారు. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఆర్ఐ శుభ కామేశ్వరి దేవి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నివేదికను రాసేందుకు పదివేల రూపాయలు డిమాండ్ చేసింది.దీంతో బాధితుడి వద్దనుండి నగదు రూపంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా దొరికిపోయింది. బాధితుని ఫిర్యాదుతో కారేపల్లిలోని ఆమె ఇంటి వద్ద ఎసిబి సిబ్బందితో వలవేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా పని చేసేందుకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షి దారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు.

కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వేలం పాటను వ్యతిరేకించండి

మణుగూరును రక్షి      ంచండి

సింగరేణికి బ్లాకులు కేటాయించాల్సిందే

టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేస్) అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మణుగూరులో బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ సింగరేణి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే కుట్రగా మారిందని ఆయన ఆరోపించారు.గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి వేలాల్లో పాల్గొనకుండా అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, అప్పట్లో రెండు బ్లాకులు వేలానికి వచ్చినప్పటికీ ఒక్క బొగ్గు గడ్డ కూడా తీయనివ్వలేదని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు వేలంలో పాల్గొనాలని యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం దుర్మార్గమని విమర్శించారు. ఒకప్పుడు వ్యతిరేకించిన వారే ఇప్పుడు రాజకీయ పొత్తుల పేరుతో వేలానికి మద్దతివ్వడం దారుణమన్నారు.

### మణుగూరు బ్లాక్‌పై అనుమానాలు

ప్రస్తుతం మణుగూరు బొగ్గు బ్లాక్‌కు ఏడు దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోందని, వీటిలో సింగరేణి, జెన్‌కోతో పాటు అదానీ, ఏఎంఆర్ మెగా సంస్థలు సహా మరికొన్ని కంపెనీలు పోటీలో ఉన్నాయని రాజిరెడ్డి తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వేలం జరిగితే బ్లాక్ తప్పనిసరిగా సింగరేణికే వస్తుందన్న హామీ ఎక్కడా లేదన్నారు. బొగ్గు తవ్వే నైపుణ్యం, యంత్రాలు, అనుభవజ్ఞులైన కార్మికులు సింగరేణికి ఉన్నప్పటికీ ఎందుకు ప్రైవేటు సంస్థలను అనుమతిస్తున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనివెనుక



పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు.

### కార్మికుల భవిష్యత్తుపై ప్రభావం

ఒకవేళ మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి కాకుండా ప్రైవేటు సంస్థలకు లేదా జెన్‌కోకు కేటాయిస్తే అక్కడ పనిచేస్తున్న రెండు నుంచి మూడు వేల మంది కార్మికుల భవిష్యత్తు ఏమవుతుందో ఆలోచించాలన్నారు. జెన్‌కోకు టెక్నాలజీ లేకపోవడంతో చివరకు ఇతర ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించే ప్రమాదం ఉందని తెలిపారు. అలా జరిగితే సింగరేణి బలహీనమై కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకమవుతుందన్నారు.

### 'రింగ్'గా టెండర్లు.. కుట్ర ఆరోపణలు

ఇటీవల టెండర్ ప్రక్రియలో కొత్త నిబంధనల పేరుతో కొద్ది సంస్థలకే అవకాశం కల్పిస్తున్నారని, ఇది ప్రభుత్వ అనుకూల శక్తులకు లాభం చేకూర్చే విధంగా ఉందని రాజిరెడ్డి ఆరోపించారు. ఇన్స్పెక్షన్‌కు వచ్చిన అన్ని సంస్థలకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా కొందరికే ఇవ్వడం ద్వారా పోటీని తగ్గిస్తున్నారని చెప్పారు. దీని వల్ల కొన్ని సంస్థలు కలిసి అధిక రేట్లు వేసి సంస్థకు నష్టం కలిగించే 'రింగ్'గా వ్యవహరిస్తున్నాయన్నారు.సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కే. సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, జావేద్ పాషా, కోశాధికారి చెల్పూరి సతీష్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, అన్వేష్‌రెడ్డి, వాసార్ల జోసెఫ్, జనగామ మల్లేష్, పల్లె సురేందర్, రెహమాన్, దేవేందర్, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## జాగృతి ని జనంలో ఇడుస్తాంమా ఎమ్మెల్సీ జోలుకొస్తే ఉరుకోం

**బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్**

నెల్లికుదురు, డిసెంబర్ 18,ప్రభాత వార్త



జాగృతి నేతలు మా ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు జోలికొస్తే నాలుక చిరుస్తామని భారత రాష్ట్ర సమితి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ జాగృతి నేతలను హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాగృతి నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. జాగృతి నేతగా పేరు చెప్పుకునే శ్రీకాంత్ గౌడ్ చరిత్ర ఏమిటో ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసు అని తెలిపారు. విద్యార్థి నేతగా ఉండి దందాలకు పాల్పడితే కల్వకుంట్ల కవిత జాగృతి నుంచి బహిష్కరిస్తే ఎమ్మెల్సీ రవీందర్రావు వద్ద మోకరిల్లిన విషయాన్ని మర్చిపోవద్దని శ్రీకాంత్ గౌడ్ ను హెచ్చరించారు. నీ నీచమైన చరిత్ర అందరికి తెలుసని తక్షణమే ఎమ్మెల్సీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆకుల జగ్గయ్య,మాజీ ఎంపీటీసీల పురం మండల అధ్యక్షుడు బొమ్మర ఎల్లా గౌడ్,మండల నాయకులు వీరగాని మల్లేశం గౌడ్,నైనాల గ్రామ పార్టీ అధ్యక్షులు,ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, పార్టీ కార్యదర్శి శివర్ల కొమురయ్య,నాయకులు యాసం వెంకన్న, బత్తిని అజయ్ గౌడ్,పల్లె వెంకట్రాములు,రామగిరి కర్ణాకర్,శివార్ల నగేష్,ఏర్పుల వేణు,యాకయ్య, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1లో 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరి ఖని, ప్రభాత వార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో, డా. శ్రీ విశ్వనాధ మహర్షి మాత రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ఈ నెల 19 ,శుక్రవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో జరుగుతుందని వెల్లడించారు. శిబిరంలో ఆయుర్వేద నిపుణులు వివిధ ఆరోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. ముఖ్యంగా చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, రక్తపోటు, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, మహిళలకు సంబంధించిన వ్యాధుల నివారణకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారని తెలిపారు. మందులకు మాత్రం నామమాత్రపు ధర మాత్రమే వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు.వైద్య శిబిరానికి సంబంధించిన వివరాలకు డా. శ్రీ విశ్వనాధ మహర్షి సెల్ నంబర్ 98495 74706 ను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత ప్రాంతాలు మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## రాఘవాపూర్ సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ బలపరచగా పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ సర్పంచ్‌గా ఎన్నికైన తాటిచెట్టు చామంతి శ్రీకాంత్‌ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. రాఘవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో బిఆర్ఎస్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, విలేజ్ ప్రెసిడెంట్ కొమురయ్య, కుమారస్వామి, రామస్వామి, బిఆర్ఎస్ నాయకులున్నారు.

## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

గ్రామాల అభివృద్ధికై కృషి చేయాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజకవర్గంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పలు గ్రామాల సర్పంచులు గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో సర్పంచ్‌లు హన్మంతునిపేట మేడగోని శ్రీనివాస్, కొత్తపల్లి పెరిక రిబ్కా సంతోష్, కనగర్తి ఎడెల్లి శ్రీదేవి శంకర్, బ్రాహ్మణపల్లి మేకల రోజా రాణి విజయ్, మారేడుగుండా దేవేంద్ర నాగరాజు తదితరులున్నారు.

## బిజెపి బలపరచగా సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులకు ఘన సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**బిజెపి బలపరచగా నిమ్మనపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన వేల్పుల రమేష్, బొంపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన దాడి మోనిక సంతోష్‌లను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గాని అధర్మం వైపు వెళ్లకుండా ధర్మం వైపు నిలబడి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఆయా గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్, ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన గాని అధిక సంఖ్యలో సీట్లు కైవసం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు లావణ్య, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, రామన్న, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, బోలావేన సురేందర్, ముంజ రాజేంద్రప్రసాద్, గాదసి సతీష్, సిలారపు మహేష్, ఆనందరావు, నవీన్, సతీష్, కుక్క అంజి, అనాసి వంశీ, అనుదీప్ తదితరులున్నారు.



## పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా గోవిందుల సదానందం

ముత్తారం,ప్రభాతవార్త:

పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గోవిందుల సదానందం (ఆనంద్) నియమితులయ్యారు. బుధవారం రాత్రి మచ్చుపేట గ్రామంలో పెరిక కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన పెరిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్స్ ప్రభాకర్ వర్మ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య వర్మ, ప్రధాన కార్యదర్శి కర్రె సురేందర్, రాష్ట్ర వికలాంగుల చైర్మన్, పెరిక కుల సాధన కమిటీ అధ్యక్షులు ముత్తిధేని వీరయ్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందుల సదానందం (ఆనంద్) మాట్లాడుతూ పెరిక కులస్తుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా వెంటుండి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కులస్తులు దుండె రాజేందర్, బత్తుల రమేష్, అలిశెట్టి రామస్వామి, చీదర్ల స్వామి, దుండె రాజయ్య, బొడ్డు రవీందర్ తదితరులున్నారు.

## పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలవుతున్న పతకాలపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:

పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలవుతున్న పతకాలపై ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో గురువారం అవగాహన కల్పించారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వంగ స్వప్న మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జీవిత బీమా యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బూర్ల రాజేందర్, గ్రామస్తులున్నారు.




# ఇసుక దందా కోసమే చెక్ డ్యాంల ధ్వంసం

**-చెక్‌డ్యాంలు వద్దని ఆనాడే మంథని ఎమ్మెల్యే చెప్పిండు**

**-గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిబదనాం చేసేందుకే కుట్రలు**

**-చిత్తశుద్ది ఉంటే విచారణ చేసి దోషులను శిక్షించాలి..**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెద్దపల్లి జిల్లాల సరిహద్దులో మానేరుపై అడవి సోమనపల్లి పీవీ నగర్ గ్రామాల మధ్యన నిర్మించిన చెక్ డ్యామ్ ను కాంగ్రెస్ నాయకులు తమ ఇసుకదందాను కొనసాగించుకునేందుకే బ్లాస్ట్ చేసి కూల్చివేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం సాయంత్రం కూలిపోయిన చెక్‌డ్యాంను ఆయన పరిశీలించారు. అక్కడి నుంచే మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో వీడియో కాల్ మాట్లాడి చెక్‌డ్యాం పరిస్థితిని వివరించారు. చెక్‌డ్యాంతో అనేక మంది రైతులు, మత్స్యకారులకు ఉపాది లభించేదని, దాన్ని కూల్చివేయడంతో వారంతా ఉపాధిని కోల్పోయారని మాజీ మంత్రికి వివరించారు. దీంతో త్వరలోనే వచ్చి చెక్‌డ్యాంను సందర్శిస్తానని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో



పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ వాళ్ళు పూర్తిగా బ్లాస్టింగ్‌చేసినట్లుగా కన్పిస్తోందన్నారు. తాము ఎవరిపై వృధాగా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశ్యం కాదన్నారు. చెక్‌డ్యాం కట్టినప్పుడు ప్రస్తుత మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఇక్కడ చెక్‌డ్యాంలు కట్టవద్దని, ఇక్కడ ఉండవద్దని పదేపదే ప్రెస్‌మీట్‌లలో చెప్పాడని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్‌డ్యాం ఉంటే ఇసుక తీసుకోవడానికి ఇబ్బంది అవుతుందని చెప్పినట్లుగానే ఎన్నికల తర్వాత కూల్చివేశారన్నారు. వెంకటాపూర్, అడవిసోమన్‌పల్లి, నాగేపల్లి సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో ఈ పని సునాయసంగా చేసి అనుకున్నది నెరవేర్చే అవకాశం దొరికిందని తాను బావిస్తున్నట్లు చెప్పారు. 12లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహన్ని తట్టుకుని నిలబడ్డ చెక్‌డ్యాం ఈనాడు ఎలాంటి ప్రవాహం లేకుండా కేవలం లక్ష క్యూసెక్కుల నీళ్లు నిలకడగా ఉంటే ఎలా కూలిపోతుందో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఓడేడ్ బ్రిడ్జి వద్దకు వెళ్లి నాణ్యతలోపం అని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పటి వరకు ఎలా గ్డర్లు కూలిపోయాయో నిర్ధారించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టును నిర్ధారించలేదన్నారు. కేవలం గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడానికి బ్లాస్టింగ్‌లతో ప్రాజెక్టులను కూల్చివేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోందన్నారు. శత్రుదేశాలు సైతం ఇలాంటి ధ్వంసాలు చేయలేదని, ప్రాజెక్టులు, డ్యాంల మీద ఏనాడు దాడులు చేయలేదని, మన రాష్ట్రంలో ఉన్న మన నాయకులే ప్రజలను ధ్వంసం చేసే విధంగా వారి వ్యవహారిశైలి ఉందని మాజీ మంత్రి చెప్తున్నట్లు ఆయన తెలిపారు. చెక్‌డ్యాంలో నీరు సంవృద్దిగా ఉండటంతో సుమారు రెండు వందల కుటుంబాలు చేపలు పట్టి జీవనోపాధి పొందారని, రోజుకు వేయి రూపాయలు సంపాదించుకునేవారన్నారు. అలాగే భూగర్బజలాలు పెరిగి రైతుల పంటలకు సాగు నీరు అందేదన్నారు. ఇంత ప్రయోజనం చేకూర్చే చెక్‌డ్యాంను కాంగ్రెస్సోళ్లు ఇసుక దందా కోసం బ్లాస్టింగ్ చేశారన్నారు. ఈ విషయంపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లే మా పరిధి కాదని మంథని పోలీసులు, నాణ్యత లోపం అని రాసిస్తేనే దరఖాస్తు తీసుకుంటామని కొయ్యూరు పోలీసులు చెప్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు,. అధికారులు నాణ్యతా లోపమని ఎలా దరఖాస్తు చేస్తారో పోలీసులకే తెలియాలన్నారు. దరఖాస్తును సైతం పోలీసులే డిజైన్ చేసే పరిస్థితులు వచ్చాయన్నారు. మంథని ఎమ్మెల్యేకు చిత్తశుద్ది ఉంటే ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి దోషులను శిక్షి ంచాలని, వెంటనే చెక్‌డ్యాం పునర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గడ్డం క్రాంతిని సన్మానించిన దండు రమేష్

మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త



మల్హార్‌రావు మండలంలోని చిన్నతుండ్ల గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతిని గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం క్రాంతి మాట్లాడుతూ..రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గడ్డం శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల రూపాయల ప్రజాధనం నీళ్లపాలు

**-గత ప్రభుత్వంలో కమిషన్ల కోసమే నాసిరకం చెక్ డ్యాములు**

**-జాతీయ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్**

మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సరిహద్దు గ్రామమైన మల్హార్‌రావు మండలంలోని పీవీ నగర్ పెద్దపల్లి జిల్లా అడవి సోమనపల్లి గ్రామాల మధ్య మానేరుపై గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 38 కోట్ల 82 లక్షలతో ఆశాస్త్రీయంగా నాణ్యత లోపంతో చెక్ డ్యామ్ నిర్మించి అప్పటి ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కమిషన్లు దండుకున్నారని జాతీయ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ ఆరోపించారు. నాసిరకంగా నిర్మించిన చెక్ డ్యాములు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోతూ వస్తున్నాయని ఆయన అన్నారు. బుధవారం కూలిపోయిన అడవి సోమనపల్లి చెక్ డ్యాము ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులను నాణ్యతపై నిలదీయగా సంబంధిత డిఈ ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బాంబులు పెట్టి పేల్చారని సమాధానం ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించిందని దండు రమేష్ అన్నారు. విచారణ జరిపి నాణ్యత లోపంతో కూలిన నిర్మాణానికి సంబంధించిన అన్ని నిజాలను ప్రజల ముందు ఉంచుతామని దండు రమేష్ తెలిపారు. ధ్వంసమైన చెక్ డ్యామ్‌ను కొయ్యూరు తాజా సర్పంచ్ కొండా రాజమ్మ, చిన్న తుండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అయిత రాజిరెడ్డితో కలిసి గురువారం దండు రమేష్ పరిశీలించారు.

## బోలేరో వాహనం ఢీకొని యువకుడి మృతి

**-మరొక యువకునికి తీవ్రగాయాలు..!**

కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



కాటారం మండలంలోని కొండంపేట మూలమలుపు వద్ద గురువారం సాయంత్రం బోలేరో ఢీ కొట్టిన సంఘటనలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈసంఘటనలో క్షత గాత్రులను చికిత్స నిమిత్తం భూపాల్లికి తరలించగా వైద్యులు పరీక్షించిన పిమ్మట మంతెన గణేష్ మరణించాడని ధృవీకరించినట్లు తెలిపారు. కాగా రాఘవ ప్రాణాపాయ స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అధికారుల సహకారంతోనే పంచాయతీ ఎన్నికలు విజయవంతం

**-మల్హార్‌రావు మండల ఎంపీడీవో క్రాంతి కుమార్**



మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మల్హార్‌రావు మండలంలో మూడో విడతలో భాగంగా నిర్వహించిన పంచాయతీ ఎన్నికలను అన్ని శాఖల అధికారుల సమన్వయంతో, సహకారంతో విజయవంతంగా పూర్తి చేసామని మండల ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన అభ్యర్థులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఎన్నికల విజయవంతంగా నిర్వహించినందుకు గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో క్రాంతికుమార్‌ను ఘనంగా సన్మానించారు. సూపరిండెంట్ మూర్తి, ఆఫీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మల్హార్‌రావు మండలంలోని కొయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పివినగర్ గ్రామ సమీపంలోని మానేరుపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంథని ఇరిగేషన్ ఏ.ఈ మాడిపల్లి నిఖిల్ కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2023 సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసుకొని 2024 సంవత్సరంలో సైడ్ వాల్ నిర్మాణాలు సైతం పూర్తిస్థాయిలో నిర్మించడం జరిగిందని తెలిపారు. 2023 సంవత్సరంలో 1200 క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని తట్టుకొని నిలిచిన చెక్ డ్యామ్ ప్రస్తుతం ఎలాంటి వరద ప్రవాహం లేకున్నా ధ్వంసం కావడం పట్ల ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇట్టి సంఘటనపై పూర్తి విచారణ జరిపి దోషులను శిక్షి ంచాలని ఇరిగేషన్ ఏ.ఈ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు కొయ్యూర్ పోలీసులు తెలిపారు.

## పీఎం జీవన్ జ్యోతి భీమా యోజనతో పేద కుటుంబాలకు భరోసా

**-రూ.436 ప్రీమియంతో రూ.2లక్షల ఆర్థిక సాయం**

**-పోస్టల్ భీమా పథకాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలి..**

**-పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేష్**

**-గుండ్రాత్‌పల్లిలో రూ.4 లక్షల క్లెయిమ్ అందజేత**

కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని గుండ్రత్ పల్లి యందు చనిపోయిన గోపు లక్ష్మయ్య మంతెన శకుంతల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున చెక్కును అందజేయడం జరిగింది. వీరు గుండ్రాత్‌పల్లి పోస్ట్ ఆఫీస్ నందు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం క్రింద 436 చొప్పున కట్టినందుకు వీరు అనారోగ్యంతో చనిపోయినందుకు కేంద్ర ప్రభుత్వం స్కీం కింద రెండు లక్షల చెక్కును అందజేయడం జరిగింది. సంవత్సరానికి ఈ స్కీము వర్తిస్తుందన్నారు. భారతదేశంలో ఈ తపాల శాఖలోనైనా ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ప్రీమియం చెల్లించిన వ్యక్తులు కనీసం ఈ డబ్బులు కడితే అనారోగ్యంతో చనిపోయిన యాక్సిడెంట్ అయిన కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతవాసులు ఖచ్చితంగా ఈ స్కీము వినియోగించుకొని కుటుంబానికి ధీమాగా ఉండాలని పెద్దపల్లి పోస్టల్ బ్యాంకు మేనేజర్ తృప్తి రాజేష్ వివరించారు. ఈ ప్రాంత వాసులకి ఈ స్కీం పట్ల అవగాహన కలిగించాలని పోస్టల్ సిబ్బందికి సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రాత్‌పల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్ శేషు, అన్నారం విలాసాగర్ సంద్రువల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉందాం..కుష్టు వ్యాధిని తరిమికొడదాం

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-ఈనెల 31 వరకు ప్రతి ఇంటికి ఆరోగ్య సిబ్బంది**




కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

కాటారం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల అన్ని గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, జిల్లా మలేరియా మరియు లెప్రెసి ప్రోగ్రాం అధికారిణీ డాక్టర్ ఉమాదేవి, స్థానిక



వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆదేశాల మేరకు నేషనల్ లెప్రసీ రాడికేషన్ ప్రోగ్రాం లెప్రసీ కేసెస్ డిటెక్ స్టేషన్ కాన్పేన్ జాతీయ కుష్టు నివార, కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించుట కార్యక్రమం ప్రతి గ్రామాలలో ప్రతి ఇంటి నుండి మొదలుకొని 18నుండి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలకు ప్రతి ఇంటిని లెప్రసి వ్యాధి గురించి సర్వే నిర్వహిస్తారన్నారు. చర్మంపై ఎర్రని గోధుమ రంగు, స్పర్శలేని మచ్చలు ఉన్నట్లయితే కుష్టు వ్యాధి కావచ్చునని, కుష్టు వ్యాధి వంశపార్యం పరం కాదని, శాపం, పాపం అంతకన్నా కాదన్నారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స చేయించుకున్నట్లయితే అంగవైకల్యం రాకుండా నిరోధించుకోవచ్చున్నారు. కుష్టురోగులు పూర్తి సామాజిక జీవితం గడపవచ్చని, కుష్టు వ్యాధి ఎండిటి చికిత్సతో 6 నుండి 12 నెలలో పూర్తిగా నయమవుతుందన్నారు. కావున ప్రజలు ఈ లెప్రసీ సర్వేలలో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు మీ ఇంటికి వచ్చి సర్వే చేసినప్పుడు వారితో సహకరించి కుష్టి వ్యాధిని పరీక్ష చేసుకోవాలన్నారు. ఇట్టి సేవను గ్రామలలో ప్రజలందరూ వినియోగించుకోవలసిందిగా స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో లెప్రసీ మోడల్ ఇంచార్జ్ కపర్తి రాజు, మహిళా హెల్త్ అసిస్టెంట్‌లు సుజాత, మనోరమ, లక్ష్మి మ్రి, పద్మావతి, కుమ్మరి రజిత, విజయలక్ష్మి మ్రి, శ్యామల, కే.శ్యామల, సునీత, ఆశా కార్యకర్తలు కే.లక్ష్మి మ్రి, జయప్రద, రాజేశ్వరి, దుంపల పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పును కోరుకున్న ప్రతి ఒక్క ఓటరుకి కృతజ్ఞతలు

**-రేగులగూడెం జీపి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**

**-రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-రుక్కయ్య(సురేష్)**

కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబుల ఆశీష్షులతో సర్పంచ్‌గా గెలిపించి, మాపై నమ్మకం ఉంచిన రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజలకు, మేధావులకు, యువతకు, మహిళలకు, పెద్దలకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలను నూతనంగా రేగులగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన పాగె ఆమని-రుక్కయ్య(సురేష్) దంపతులు తెలియజేశారు. ఇట్టి విజయం నా ఒక్కడిదే కాదని, మార్పును కోరుకున్న ప్రతి ఒక్క ఓటరుదని, గెలుపు కోసం అహర్నిషలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కోరారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని, రాజకీయ పక్కన పెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఈసందర్భంగా మాట ఇస్తున్నట్లు తెలిపారు. రేగులగూడెం గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రకటించారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం సేవలో ఉంటానని రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-రుక్కయ్య(సురేష్) తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

రఘునాథపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త :




రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన గోపాల నర్సింగం(68) అనే రైతు వ్యవసాయ బావివద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల నర్సింగ అనే రైతు బుధవారం సాయంత్రం వ్యవసాయ బావివద్దకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో తన భార్య గ్రామస్థులతో కలిసి బావివద్దకు వెళ్లి చూడగా ప్రమాదావశాత్తు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వగా గురువారం ఉదయం పంచనామ జరిపి మృతదేహాన్ని పోస్టుమార్ధం కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరుకుమారులు, కూతురు ఉన్నారు. నర్సింగం మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# ల్యాబ్‌లు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి దోహదపడుతాయి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాఠశాలల్లో ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం పెంబర్తిలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐఎఫ్ సైన్స్ ల్యాబ్‌ను, అలాగే లింగాలఘనపూర్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంను పరిశీలించారు.ఈసందర్భంగా పెంబర్తిలోని సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి ల్యాబ్‌లో ఉన్న పరికరాలు, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అందుతున్న శిక్షణ, బోధనా విధానాలు, ల్యాబ్ వినియోగంపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ల్యాబ్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.తదుపరి లింగాలఘణపురంలోని కేజీబీవీని సందర్శించి పాఠశాల భవనాలు, తరగతి గదులు, హాస్టల్ వసతులు, శానిటేషన్ సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లు, వంటశాల, భద్రతా చర్యలు, విద్యార్థుల వసతి సౌకర్యాలపై విపులంగా సమీక్షించారు. అవసరమైన మరమ్మత్తులు, మెరుగుదల పనులను గుర్తించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఆధునిక సైన్స్‌ల్యాబ్‌లు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి దోహదపడతాయన్నారు. అదే విధంగా కేజీబీవీల్లో బాలికలకు సురక్షితమైన, శుభ్రమైన అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, మౌలిక వసతులపరంగా ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జీసీడీఓ, ఏఎంఓ, సోషల్ వెల్ఫేర్ శాఖ డీఈ అండ్, ఏఈ, ఎంఈఓ, హెచ్‌ఎం సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :



జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల గోడపత్రికలను గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేట్ ముందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ నేడు దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు పెచ్చరిల్లిపోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తమకు అనుకూలమైనటువంటి పాఠ్యాంశాలను చేర్చి సైన్స్ ను తొలగిస్తున్నారన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లాకేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులకు, మేధావులకు,ప్రజాస్వామికవాదుల పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు ఎం.గణేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గుర్రం అజయ్, మర్రి మహేష్, నాయకులు దత్తాత్రి, నితేష్, శ్వేత, శోభిత, పవన్, రమణ, సన్నీ పాల్గొన్నారు.

# సోమనపల్లి చెక్ డ్యామ్ కొట్టుకపోవటం పై విచారణ జరపండి

**నీటిపారుదల శాఖ మంత్రిని కోరిన మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త;

మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలోని మానేరు నది పైన నిర్మించిన చెక్ డ్యామ్ కూలిపోవడం పట్ల పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు గురువారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. మంథని ప్రాంతంలోని మానేరు నది పైన నిర్మించిన చెక్ డ్యామ్ లు ఒక్కొక్కటిగా వరద నీటిలో కొట్టుకు పోతున్నాయని ముఖ్యంగా సోమనపల్లి చెక్ డ్యామ్ నిర్మించిన రెండు సంవత్సరాల లోనే కూలి పోవడం పట్ల నిపుణులతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధ్యుల పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# దేవాలయ పునః నిర్మాణానికి రూ.50వేల విరాళం

బచ్చన్నపేట, డిసెంబరు 18 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నాచగోని భాగ్యమ్మ-జయరాములు దంపతులు వారి కుమారులు నాచగోని సిద్దేశ్వర్ నాచగోని కుమార్ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయములో శ్రీ లక్ష్మీగణపతి విగ్రహ దాత(కృష్ణశిల రాయితో) విరాళముగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికిగాను రూ.50,116లు విరాళముగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, మారోజు సత్యనారాయణ, ఆముదాల మల్లారెడ్డి, సుంకే కనకయ్య, ఆముదాల ఇంద్రారెడ్డి, కుడికాల రవి, ఆముదాల మోహన్‌రెడ్డి, నర్మెట చంద్రమౌళి, పైస నాగరాజు, ఆముదాల భూపాల్‌రెడ్డి, కొన్నే బాలరాజు, గొట్టి చంద్రమౌళి, చొప్పరి అంజయ్య, నర్మెట రాములు, వేములవాడ జయ రాములు, నరేష్, సుంకరి రవి, నాచగోని నవదీక్షిత్, నాచగోని మహాత్మ తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో రైతులకు ఎరువులు

**ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందు బాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని , ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికేషన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓలకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్ఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్ కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.




## నాకేమీ తెలియదు కెనరా బ్యాంక్ మేనేజర్..?

**గోవిందరావుపేట ప్రభాతవార్త**




ఏ సబ్జెక్టు అడిగిన తనకు తెలియదంటూ చెప్పడం పరిపాటిగా పసర బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ కు దక్కింది. లోన్ల విషయం కానీ, గోల్డ్ అప్రైజర్ విషయం కానీ, బి సి ల విషయం గాని తనకేమీ తెలియదని కెనరా బ్యాంక్ మేనేజర్ సమాధానం ఇస్తున్నాడని పలువురు ఖాతాదారులు వాపోయారు. కెనరా బ్యాంకు రాజుపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో గోల్డ్ రుణాల కుంభకోణం జరగగా గోల్డ్ అప్రైజర్ ను ఒక్కరే ఉంటారా మార్చవచ్చా అనే విషయం అడగగా తనకేమీ తెలియదని అది థర్డ్ పార్టీ సబ్జెక్ట్ అని దాటవేశారు. అదేవిధంగా కెనరా బ్యాంకు పరిధిలో పలు గ్రామాలలో చేస్తున్న బీసీల వివరాలు తెలియాలని తెలుపగా తనకేమి తెలియదని ఈరోజు మెయిల్ పెడితే మరో రెండు రోజులు సమాధానం వస్తుందని పాత్రికేయులు చెప్పడం మేనేజర్ స్థాయి ఏంటో అర్థం అయిదని స్థానిక ఖాతాదారులు అభిప్రాయపడుతున్నారు. కొత్త లోన్ ఇవ్వాలన్న ఇవ్వడంలేదని చెప్తున్నారని పలువురు మహిళా సంఘాల సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై లోతుగా విచారణ చేయగా సదర్ మేనేజరు కేవలం రెండు నెలలు మాత్రమే ఇక్కడ వర్క్ చేస్తారని తర్వాత కొత్త మేనేజర్ వస్తారని తెలుపుతున్నారు. మరో రెండు నెలల వరకు ఖాతాదారులకు ఇలాంటి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈ విషయంలో బ్యాంకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఖాతాదారుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీహేమచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

**మంగపేట డిసెంబర్18, ప్రభాతవార్త.**



మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగపేట మండలం లోని గురువారం మల్లూరు గ్రామం లో రెండవ యాదగిరి గుట్ట గా ప్రసిద్ధి గాంచిన కలియుగ దైవం శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం కు వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకున్న గుమ్మడి సోమయ్య ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ మన ఆడబిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సమ్మక్క సరళమ్మ ల ప్రతిరూపం ధనసరి అనసూయ సీతక్క చొరవ తో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించి నందుకు సీతక్కకి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న సందర్భంలో జడ్పీటీసీ గా పోటీ చేసే అవకాశం రావడం తో మంగపేట మండలం నుండి గెలిచి 2001 నుండి 2006 వరకు పనిచేసి తదుపరి మేజర్ గ్రామ పంచాయతీ కమలాపురం కు 2006 నుండి 2011 వరకు సర్పంచ్ గా పని చేసి కాంగ్రెస్ పార్టీ లో ఇప్పటివరకు ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పని చేస్తున్నా తరుణంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కు రాష్ట్ర డైరెక్టర్ గా ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినందుకు మంత్రి సీతక్కకి జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న కు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే ఎఫ్‌డీఐ విధానాలు ఉపసంహరించుకోవాలి

**మధ్యాహ్న భోజన విరామంలో ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన**

**చౌటుప్పల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అఖిల భారత జీవిత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) అధ్యక్షుడు ఏ. రమేష్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లోని ఎల్ఐసీ శాఖ కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఐసీఈయూ బీమా రంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన బ్రాంచ్ ప్రధానకార్యదర్శి జి.భాస్కర్ రాజుతో కలిసి పాల్గొని మాట్లాడారు. వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం వల్ల బీమా రంగం కార్పొరేట్ లాభాలకు పరిమితమై, సామాన్య ప్రజల భద్రత దెబ్బతింటుందని ఇందుకు గత అనుభవాలే నిదర్శనమని పేర్కొన్నారు. 2000 సంవత్సరంలో దేశంలో బీమా వ్యాప్తి 3 శాతంగా ఉండగా, ఎఫ్‌డీఐని విడతలవారీగా 74 శాతానికి పెంచినప్పటికీ ప్రస్తుతం అది కేవలం 3.5 శాతం వద్దే నిలిచిందని తెలిపారు. పెట్టుబడులు పెరిగితే బీమా వ్యాప్తి పెరుగుతుందన్న ప్రభుత్వ వాదన పూర్తిగా అబద్ధమని స్పష్టమైందన్నారు. 100 శాతం ఎఫ్‌డీఐ అమలులోకి వస్తే భారతీయులు కష్టపడి దాచుకున్న పొదుపు నిధులపై విదేశీ కంపెనీలకు




సంపూర్ణ నియంత్రణ లభిస్తుందని, ఇది దేశ ఆర్థిక సార్వభౌమాధికారానికి తీవ్రమైన ముప్పుగా మారుతుందన్నారు. విదేశీ బీమా సంస్థలు కార్పొరేట్ లాభాలకే ప్రాధాన్యం ఇస్తాయే తప్ప, పేద మరియు మధ్యతరగతి ప్రజల భద్రతపై బాధ్యత వహించవని విమర్శించారు. ఈ దేశ వ్యతిరేక విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ బీమా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సోమశేఖర్, రాము, రాకేష్, అరుణ, లత, శ్రీదేవి, గణేష్, ధనుష్, రామకృష్ణ, సత్యనారాయణ, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్‌లోనే యూరియా బుకింగ్

**: అధికారులకు ఎరువుల డీలర్లకు అవగాహన**

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం రైతుకు యూరియా కొరత మరియు క్యూలైన్లను తప్పించడం కోసం సరికొత్త యాప్ ను ప్రవేశపెట్టింది. ఇట్టి యాప్ పై మండల వ్యవసాయ అధికారులు ఎరువులు డీలర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈనెల 20 నుంచి రైతులు యూరియా కొనుగోలు చేయడానికి దానికి సంబంధించిన యాప్ డౌన్లోడ్ చేసుకుని బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఆప్ లో రైతు తన పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్ నమోదు చేయగానే లింక్ పైన ఫోన్ నెంబర్ కి ఓటిపి వస్తుంది నమోదు చేసిన వెంటనే రైతుకు చెందిన భూమి విస్తీర్ణం సాగుచేసిన పంటకు ఆధారంగా ఎన్ని యూరియా భావ లభ్యమవుతాయేమో తెలుస్తుంది. రైతులు ఈ యాప్ ద్వారా అధిక యూరియా డీలర్లు సహకార సంఘాలు నమోదు చేసుకొనీ యూరియా కొనుగోలు చేసుకోవచ్చు. ప్రతి బుకింగ్ కు ఒక బుకింగ్ వస్తుంది ఐడి మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత డీలర్ దగ్గర యూరియా కొనుగోలు చేయవచ్చు దీనివలన ఎలాంటి క్యూ లైన్ కట్టడానికి అవసరం లేదు అని తెలిపారు. రైతులు ఈ యాప్ ద్వారా యూరో బుక్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సమీపంలోని రైతు వేయగల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారం సంప్రదించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. డీలర్ వద్ద కూడా వాలంటీర్లు ఉండి యూరియా బుక్ చేసుకోవడానికి సహకరిస్తారని ఒక ఉన్న రైతుకు ఒకే విడతలో యూరియా పొందవచ్చు అని రెండు నుంచి ఐదు ఎకరాలు ఉన్నవారికి 10 ఏళ్ల వ్యాధులు రెండు విడుదల వీడియో పొందవచ్చునని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శశాంక, మనీషా, వాసుదేవ్, వీణకుమారి లతో పాటు యూరియా షాపుల డీలర్లు, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

# శివాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వాముల పూజలు

**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త,**

మండల కేంద్రమైన కట్టంగూర్ ఆవాస ప్రాంతమైన ఎన్టీఆర్ నగర్లోని శ్రీ శివాంజనేయ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కందుకూరి రేవంత్ కుమార్ జన్మదిన సందర్భంగా కందుకూరి యాదయ్య ఎస్ఎల్ బి సి జూనియర్ కాలేజ్ లెక్చరర్ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశివాంజనేయ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, సీనియర్ జర్నలిస్టు శేషరాజుపల్లి వీరస్వామి, చంద్రశేఖర్, శెట్టి స్వామి, గోపిశెట్టి గిరిబాబు స్వామి, సింగ శీను స్వామి, గంధమల్ల లక్ష్మీనారాయణ స్వామి, కందుకూరు ధర్మేశ్వర్, సైదులు స్వామి, నడికుడి సురేష్ స్వామి, అఖిల్ రెడ్డి, లక్ష్మీకాంత్ స్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి, కర్నాటి నితిన్ స్వామి, వెంకన్న స్వామి, ఉయ్యాల సైదులు స్వామి, మధు స్వామి, సతీష్ స్వామి, పొలెబోయిన సైదులు స్వామి స్వామి, చిర్రబోయిన మల్లేష్ స్వామి, ముత్యాల మల్లేష్ స్వామి, సిరిగిరి లక్ష్మయ్య స్వామి, ధర్మబోయిన శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

## సిపిఎం

**నల్గొండ టౌన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:** కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కొత్తగా పెన్షన్లు ఇవ్వకపోవడంతో వితంతువులు వికలాంగులు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్న వారికి వెంటనే కొత్త పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా చేయుత పెన్షన్లు రెండు నుంచి నాలుగు వేలకు, వికలాంగుల పెన్షన్లు నాలుగు నుంచి 6000 వరకు పెంచుతామని ప్రకటించి రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ పెంచకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే పెన్షన్లు పెంచాలని వృద్ధులు వికలాంగులకు వితంతువులు వృత్తిదారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. పెన్షన్లు ఇచ్చే పోస్ట్ ఆఫీస్ దగ్గర సదుపాయాలు లేక వృద్ధులు వికలాంగులు వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ చలికి



వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు ఇచ్చే పోస్ట్ ఆఫీస్ దగ్గర టెంట్లు, కుర్చీలు, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచుతూ ప్రభుత్వం ప్రకటించాలని లేనియెడల పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో వార్డులలో పెన్షన్ కు అర్హత కలిగిన పేదలందరినీ సమీకరించి త్వరలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం డి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్ ,అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, కన్నెకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ పెండింగ్ బిల్లులు, యూనిఫాంల విడుదల చేయాలి

**డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ కు వినతి**



**నల్గొండ టౌన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నల్లగొండలో డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ బిఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత సిలివేరు ప్రభాకర్ బిఆర్టీయూ ఆశాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో కలిసి లెప్రసి పెండింగ్ బిల్లుల విడుదల గురించి, పెండింగ్ యూనిఫాంల విడుదల గురించి, జాబ్ చార్ట్ ప్రకారం పనులు చేయించాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ.. పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాత, జ్యోతి, ప్రమీల, సావిత్ర, పద్మ, లలిత, నీలావతి, శోభారాణి, శ్రీలత, దనమ్మ, స్వప్న, జ్యోతి, శ్రీలత, అనిత, అనసూయ, ఆలీషా తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందించాలి

**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు సున్నపు సైదులు మృతిచెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొవ్వాకుల రాంబాబు, ఉపసర్పంచ్ నీలం సాయిలు, కల్లు గీత సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడుగుంట్ల బుచ్చిరాములు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు గౌడ సంఘం మండల కోశాధికారి నీలం అంజయ్య, అనంతుల ప్రభాకర్, నీలం వెంకటేశ్వర్లు, చెవుగోని సాయిలు, అనంతల జానయ్య, కుక్కడపు రవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

**నేడు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** గోదా రంగనాయక స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాలు మండలంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగు తున్నాయి. బుధవారం నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు తెల్లవారుజామునే స్వామి వారి సన్నిధిలో తిరుప్పావై పాశుర పాఠన సేవ,విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ సహస్రనామాలు, గోవింద నామాలు ఆలపిస్తూ భక్తులు స్వామి అమ్మవార్లను కొలుచుకుంటున్నారు. 30 రోజులు కొనసాగేటువంటి ఉత్సవాలు గోదా రంగనాయక స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంతో ముగుస్తాయి. ప్రతిరోజు నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోదాదేవి ( ఆండాళ్) అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్ష్మి దంపతులు తెలిపారు. భక్తులు ప్రత్యేకంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**ఉలుపాల స్వప్న శేఖర్**



**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త:** గ్రామ ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తీదేడు గ్రామ నూతన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు..గురువారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేసారు. 460 ఓట్ల మేజారిటీతో అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..గ్రామ ప్రజలందరికి అందు బాటులో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తమని పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు,తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ దాడులపై ఖండన

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ కార్యాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దాడులు చేయడం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ప్రజా స్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఒక ప్రకటనలో కోరారు. ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును గాంధీజీ కలలుగన్న రామ రాజ్యం కోసమే వీ బీ జీ రాంజీ పేరును మార్చడం జరిగిందని ఈ పేరు మార్పుపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని అన్నారు.

# యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మేకల

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18**



నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన మందుల యాదమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. చెరువుగట్టు మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, వార్డు సభ్యులు ఖమ్మంపాటి వెంకటయ్యతో కలిసి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళు లర్పించిన వారిలో రేగటి వెంకటరెడ్డి,బాలం బిక్షం, గుంటి నరేష్, చీర మల్లేష్, మచ్చ లింగయ్య,మేకల కరుణాకర్ రెడ్డి, మల్ల శంకర్, వనం శంకర్, కట్ట బిక్షం, దాసోజు హరీష్, మోటే నాగరాజు, వనం రామలింగయ్య, వనం మోహన్ బాబు తదితరులున్నారు.

# మిత్రపక్షాల ఐక్యత వర్ధిల్లాలి : సీపీఐ

**చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త :**



పంచాయతీ ఎన్నికల్లో మిత్రపక్షాల ఐక్యతతోనే విజయం సాధ్యమైందని సీపీఐ సీనియర్ నాయకులు ఇద్ది రాములు పేర్కొన్నారు. చింతపల్లి నూతన సర్పంచ్ గా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కాసారపు శ్వేత శ్రీనివాస్ లను గురువారం వారి నివాసంలో సీపీఐ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా గెలిపించిన చింతపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో చింతపల్లి గ్రామ సీపీఐ పార్టీ సభ్యులు షేక్ శంశోద్దీన్, ఎండి జావీద్, సిహెచ్ ప్రవీణ్ తదితరులు వున్నారు

# కేటీఆర్ ను సన్మానించిన చిరుమర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18** తెలంగాణ రాష్ట్రంలో మూడు దశలలో పూర్తయిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శాలువా కప్పి సన్మానించారు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



# నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ నాయిని రాజేందర్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ రోజు హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ గారు, రాహుల్ గాంధీ గారిపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని



కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు; కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్; బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్; జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ; ఎస్సీ సెల్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్, గుంటి స్వప్న, నమత, నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



ఐనవోలు, ప్రభాతవార్త

మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్ , బుర్ర కళ్యాణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా స్థానిక ఎమ్మెల్యే కె.ఆ ర్.నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు బుర్ర రాజ్‌కుమార్ గౌడ్ స్థానిక కాం గ్రెస్ నాయకులతో కలిసి ఇరు బాధిత కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో గ్రామ సర్పంచ్ ఆకులపెల్లి స్వా తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బు చ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొమ్మినేని రాకేష్ రెడ్డి, బుర్ర రాజశేఖర్ గౌడ్, వల్లాల నాగ య్య, బుర్ర యాదగిరి, ఆరెల్లి లక్ష్మయ్య, ఎల్లకుమార్, రంగా రెడ్డి, బాలమల్లు, బర్ల యాద గిరి, ఆకులపెల్లి యాకయ్య, మూడిక రాజు, బర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు



## మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో అరుదైన జీర్ణాశయ శస్త్రచికిత్స

ప్రభాతవార్త సుబేదారి:

హైయాటస్ హెర్నియాఉన్న పేషంట్ లో జీర్ణాశయంకు ఛాతీ లోపల రంధ్రం ఏర్పడడం (ఇంట్రాథోరాసిక్ గ్యాస్ట్రిక్ పర్ఫొరేషన్) అత్యంత అరుదైన సంక్లిష్టత. ఇటువంటి అరుదైన కేసును మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. 80 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు రక్తపు వాంతులు మరియు ఛాతీ దిగువ భాగంలో తీవ్రమైన నొప్పితో ఆసుపత్రికి వచ్చారు. సమగ్ర వైద్య పరీక్షల అనంతరం, హైయాటస్ హెర్నియా కారణంగా జీర్ణాశయం దయాఫ్రగం పైకి (ఛాతీ లోపలికి) వెళ్లి, జీర్ణాశయంలో రెండు చోట్ల సుమారు 7 సెం.మీ. పరిమాణంలో పెద్ద రంధ్రాలు ఏర్పడినట్లు గుర్తించారు. చికిత్సకు మంచి స్పందనతో నాలుగు రోజుల్లోనే నోటి ద్వారా ఆహారం తీసుకోవడం ప్రారంభించగా, ఒక వారం లోపల స్థిరమైన ఆరోగ్య స్థితిలో డిశ్చార్జ్ చేశారు. హైయాటస్ హెర్నియా సాధారణంగా కనిపించే సమస్య అయినప్పటికీ, ఇలాంటి జీర్ణాశయంకు



రంధ్రం ఏర్పడడం వంటి సంక్లిష్టతలు చాలా అరుదు. హైయాటస్ హెర్నియా ఉన్నవారికి ఛాతీ దిగువ భాగంలో నొప్పి, అసౌకర్యం, వాంతులు, నల్లటి మలము రావడం లేదా రక్తవాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు సూచించారు.

## సురక్షిత డ్రైవింగ్ పై ప్రత్యేక శిక్ష

డిసెంబర్ 18, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశానుసారం గురువారం వరంగల్ రీజియన్ లోని అన్ని డిపోలలో పనిచేస్తున్న హైర్ బస్సు డ్రైవర్ల ట్రైనింగ్ కార్యక్రమాన్ని వరంగల్ రీజనల్ మేనేజర్ దర్శనం విజయభాను ప్రారంభించి డ్రైవర్లకు సురక్షి త డ్రైవింగ్ ఆరోగ్య పరిరక్షణ మరియు ప్రయాణికులను సురక్షి తంగా వారి గమ్యస్థానాలకు చేరవేయడానికి బస్సులను నడిపే నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునే సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవింగ్ లక్ష్యంగా ప్రతి డ్రైవర్ పనిచేయాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, సెల్ ఫోన్ మాట్లాడకుండా డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రతి డ్రైవర్ సరైన ఆహారాన్ని తీసుకుంటూ, తగిన విశ్రాంతి



తీసుకోవాలన్నారు. కొన్ని సమయాలలో ప్రమాదాలను నివారించడానికి చాకచక్యంగా డ్రైవింగ్ చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలను నివారించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శ్రీ కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్), మరియు వరంగల్ రీజియన్ లోని అన్ని డిపోల లో ఎంపిక చేయబడిన హెయిర్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

.హసన్ పర్తి, డిసెంబర్ 18 ప్రభాతవార్త,

హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోనున్న, క్రిస్మస్ వేడుకలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆహ్వానిస్తూ గురువారం హసన్ పర్తి సెయింట్ మేరీ బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. డిసెంబర్ 23న జరుపుకునే వేడుకలకు ఎమ్మెల్యే హాజరై మమ్ములను ఆశీర్వదించాలని వారు వేడుకున్నారు. ఆహ్వాన పత్రిక అందించిన వారిలో చర్చి పాస్టర్ సాత్విక, అధ్యక్షుడు జన్ను చేరాలు, చీఫ్ అడ్వైజర్ జన్ను సామ్సన్. ఇమ్మడి సుధాకర, జన్ను సదానందం. జూపాక నాగరాజు, బిగుల్లా ఇమ్మానియేల్. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్. దూడల ప్రకాష్. గరిగే రాజు. మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్. వీసం సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యకు పేదరికం అడ్డు కాకూడదు

హసన్ పర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

.హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మేకల హర్షిని వైద్య వృత్తి విద్యలో రాణిస్తూ పీజీ రేడియాలోజీ విభాగంలో సీటు సంపాదించడం చాలా సంతోషంగా ఉందని, ప్రతిభ ఉన్న పేద పిల్లలకు పేదరికం అడ్డుకాకూడదని వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నాడు. హర్షిని పీజీలో సీటు సాధించిన సందర్భంగా వర్షిని కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా వినయ భాస్కర్ ను పార్టీ కార్యాలయంలో గురువారం కలిసి పూల బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్షిని శాలువాతో ఘనంగా సన్మానించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపాడు. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నాడు. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని మేకల హర్షిణి నిరూపించింది. మేకల రమేష్ కు త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం అండగా ఉందని భరోసా ఇచ్చాడు. ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం ఏర్పడి విజయవంతంగా కొనసాగుతుందని ప్రశంసించారు. ఆటో డ్రైవర్ల పిల్లల విద్యాభివృద్ధికి, వ్యక్తిగత అవసరాలకు, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం రుణ సదుపాయాన్ని అందిస్తూ వారికి అండదండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కుసుమ లక్ష్మీ నారాయణ, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ్, మడికొండ బాబు, జిలకర స్వామి, చీకటి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, మిట్టపెల్లి రమేష్, జేకే, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల మందపైకి దూసుకెళ్లిన బొలెరో

మరో 20 గొర్రెలకు గాయాలు

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 18:

గొర్రెల మందపైకి బొలెరో వాహనం దూసుకెల్లడంతో 11 గొర్రెలు మృతి చెందగా మరో 20 గొర్రెలకు తీవ్ర గాయాలైన సంఘటన అనుముల మండలం ఈశ్వర్ నగర్ సమీపంలోని రైస్ మిల్లు వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల ప్రాంతానికి చెందిన సీత లచ్చయ్య, బొమ్మ కొండలు మరికొంతమంది గొర్రెల కాపరులు గొర్రెలను మేపుకునేందుకు అనుముల మండల పరిధిలోని ఈశ్వర్ నగర్ వద్దకు చేరుకున్నారు. గురువారం తెల్లవారుజామున గొర్రెలను తోలుకొని అనుముల నుండి పెద్దగూడెం స్టేజి వైపు వెళుతుండగా హాలియా వైపు వస్తున్న ఒక బొలెరో వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గొర్రెల మందను ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో 11 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 20 గొర్రెలకు గాయాలైనట్లు ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి శారీరక గాయాలు కాలేదని, ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా పారిపోయినట్లు ఫిర్యాదులు పేర్కొన్నట్లు తెలిపారు. పరామర్శించారు. ప్రమాణ కారమైన వాహనంపై వెంటనే విచారణ చేసి గొర్రె కాపర్లకు న్యాయం చేయాలని కోరారు.

# కుడా లేఅవుట్ ప్లాట్‌నే అమ్ముకున్నానా

**ప్లాట్ నేను అమ్ముకోవడం తప్పేనా**
**కూడా లే అవుట్ మాస్టర్ ప్లాన్ లో అధికారికంగా ఉంది**
**తప్పు చేసినట్టు రుజువు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధమే**
**మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్**



వరంగల్ సిటి డిసెంబర్18 ప్రభాతవార్త

వీకర్స్ కాలనీ రోడ్డు పంచాయతీ రోజుకో మలుపు తిరుగుతూ స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది.కాలనీకి పోయే దారి అని కాలనీ వాసులు, కాదని నా ప్లాట్ నేను అమ్ముకున్నానని మాజీ కార్పొరేటర్ చెప్పడంతో రోడ్డు కథ మళ్ళీ కొత్త మలుపు తిరిగింది.కొద్ది రోజులుగా కాలనీ వాసులు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం కాలనీలోకి వెళ్లే రోడ్డును కొందరు ఆక్రమించుకొని కాలనీకి వెళ్ళే దారి మూసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని సంబంధిత అధికారుల వద్ద తమ కాలనీ సమస్యలు వినిపించారు. కావాలనే రోడ్డును స్థానిక కార్పొరేటర్ 2010లో సొసైటీ సభ్యులతో కుమ్మక్కై ప్లాట్లుగా చేసి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుని అమ్మేశారని తెలిపారు.రహదారి మూసివేయడం వల్ల కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల, మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే.వీకర్స్ కాలనీ వాసులు చెప్పుకున్నట్టుగా రోడ్డు కబ్జా కాదు అది నా ప్లాట్ అని స్థానిక కార్పొరేటర్ భర్త వెల్లడించారు.కావాలనే నాపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సొసైటీ కాలనీ ప్లాట్ నెంబర్ 179 ను కూడా లేఅవుట్ ప్లాట్ తానే విక్రయించానని మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ తెలిపారు. 2010లోనే తన ప్లాట్ ను ఇతరులకు విక్రయించడం జరిగిందని తనపై ఓడిన కొంతమంది నాయకులు కాలనీ వాసులను తప్పుదోవ పట్టించి తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.వారిపై తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోనుటకు అధికారులను కలుస్తాను అన్నారు.కుడా లేఅవుట్ మాస్టర్ ప్లాన్ లో ఆ స్థలము ప్లాట్ గా ఉంది.తాను తప్పు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనని వెల్లడించారు.దానితో వికర్స్ కాలనీ రోడ్డు కథ మళ్ళీ కొత్త మలుపు తిరిగింది.

వరంగల్ వార్త

## కుష్టివ్యాధిపై ఇంటింటి సర్వే చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డా.బి సాంబశివరావు**

వరంగల్ సిటి డిసెంబర్ 18 ప్రభాతవార్త



కుష్టివ్యాధి నివారణ కోసం ఇంటింటి సర్వే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డా.బి సాంబశివరావు అన్నారు. కుష్టివ్యాధి పై గురువారం అవగాహన సర్వే (ఎల్సిడిసి)ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సాంబశివరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా ఎవరికైనా శరీరం పైన మచ్చలు ఉంటే గుర్తించి వారి పేర్ల వివరాలను సేకరించాలని అన్నారు. కుష్టి వ్యాధి గనుక ఉన్నట్లు అయితే వారికి తగిన అవగాహన కల్పించి వ్యాధి పూర్తిగా నివారించడానికి చికిత్సలు అందించబడునని తెలిపినారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించి వారి శరీరం పై ఉన్న మచ్చలను చూపించినట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి వివరాలను గోప్యంగా ఉంచి తగిన చికిత్సలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం నేటి నుండి ఈనెల 31 వరకు ప్రతిరోజు ఉదయం 6:00 నుండి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరము కుష్టి వ్యాధి అవగాహన కొరకు కరపత్రాలను విడుదల చేస్తూ ప్రజలు ఈ కరపత్రాల ద్వారా వ్యాధి లక్షణాలను తెలుసుకొని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ స్థానిక వైద్యాధికారి డా.జునైద్ ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ ఆన్లైన్ యాప్ పై ప్రత్యేక శిక్షణ

గీసుగొండ డిసెంబర్ 18 ప్రభాతవార్త.

సాగుదారులకు( రైతులకు) సకాలంలో ఎరువులు అందేలా చూడటం, ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేయాలని నిర్ణయించిందని వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి కె .అనురాధ గారు తెలియజేశారు. వ్యవసాయ శాఖ కమిషనర్ గారి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా గీసుగొండ మండలం కొనాయమాకుల రైతువేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు , ఎరువులు విక్రయించే డీలర్ లకు మొబైల్ యాప్ ద్వారా యూరియా ఎలా విక్రయించాలో తెలియజేసే ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరిగింది.పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్‌తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని,వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ (శిశిటి) నంబర్‌ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్‌కు వచ్చే వీగిశి ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్‌కు వచ్చే వీగిశిని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 01 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 15 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 520 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు.కాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్ఠంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో (న్ని శ్రీ) యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలియజేసారు. ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలియజేసారు.ఈ ఆన్లైన్ ట్రైనింగ్ లో వ్యవసాయ అధికారులు, తినివి లు, గీసుగొండ, వరంగల్ మండలాల డీలర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం డిసెంబర్ 18 ప్రభాతవార్త




అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సీపీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత వరంగల్ పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డీసీపీ నుంచి మొదలుకొని హోంగార్డ్ స్థాయి వరకు అందరూ ఎన్నికలు ప్రకటన తేది నాటి నుండి ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో పాటు పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బందోబస్త్ నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా నిలిచిన పోలీస్ కమిషనర్ అధికారులు, పోలీస్ సిబ్బందిని అభినందనలు తెలియజేసారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**మాజీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య**

వరంగల్ సిటి డిసెంబర్18 ప్రభాతవార్త




వరంగల్ నగరం లో పేదలు వేసుకున్న గుడిసె వాసులందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. జక్కలొద్ది రామ సురేందర్ నగర్,వరంగల్ మండలం లో ఉన్న గుడిసె వాసులందరికి ఇళ్ల పట్టాలు,ఇవ్వాలని,లేకుంటే గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఖిలా వరంగల్,వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వా లు,మారిన పేదల జీవితాలు మారలేదన్నారు. క్కలొద్ది రామ సురేందర్ నగర్,వరంగల్ మండలం లోని గుడిసె వాసులు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ఐదు సంవత్సరాలు గా జీవనం సాగిస్తున్నారు.పేదలను గుర్తించి తూర్పు నియోజకవర్గం లోని పేదలందరికి ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు.గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని,కరెంటు సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఎం జిల్లా,మండల నాయకులు,శాఖలు,ఏరియా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ అంతర్ కళాశాలల క్రీడా పోటీలకు ముస్తాబైన గ్రౌండ్స్

ఎద్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

ఫిబ్రవరి 19నుండి కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో అంతర్ కళాశాలల అథెలెటిక్ మీట్ ను ఉదయం 9.00 గంటలకు కేయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి ప్రారంభిస్తారని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ వి.వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో కేయూ పరిధిలోని ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలలోని డిగ్రీ, పీజీ కళాశాలల నుండి సుమారుగా మూడు వందల మంది పురుషులు, మహిళా క్రీడాకారులు పాల్గొ నడం జరుగుతుందని ఆయన అన్నారు. పోటీలలో షార్ట్‌రన్స్, మిడిల్ రన్స్, లాంగ్‌రన్స్ 4/100, 4/400 మీటర్స్ రిలే పరుగు పందాలు, జంప్స్ విభాగంలో లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్,హై జంప్, థ్రోస్ విభాగంలో షార్ట్‌పుట్, డిస్క్, జావెలిన్, హ్యామర్‌త్రో పురుషులు స్త్రీలకు నిర్వహించబడునని ఆర్గనైజ సింగ్ సెక్రటరీ డా.ఎస్.కుమారస్వామి తెలిపారు. 20వ తేదీన జరిగే క్రీడల ముగింపు కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రో.వి.రామచంద్రం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.టి.మనోహర్ పాల్గొని బహుమతి ప్రధానం చేస్తారని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ వి.వెంకయ్య ప్రకటన ద్వారా తెలిపారు.

## కేయూ లాన్ టెన్నిస్ జట్ల ఎంపిక

ఎద్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ క్రీడా మైదానంలో లాన్ టెన్నిస్ పురుషులు, మహిళా విభాగంలో సెలక్షన్స్ నిర్వహించామని కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. ఈ ఎంపికలలో కేయూ పరిధిలోని ఖమ్మం ఆదిలాబాద్ వరంగల్ జిల్లాల నుండి 20మంది పురుష క్రీడాకారులు, 15మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. లాన్ టెన్నిస్‌లో ఎంపికైన క్రీడాకారులు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు జైన్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలో పాల్గొంటారని క్రీడా కార్యదర్శి ఆచార్య వెంకయ్య తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయసాగుపైన అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రతీ గ్రామంలో ప్రతీ రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ అభ్యసించిన కృషి సఖీలకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరై కృషి సఖీలను అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీగ్రామంలో ప్రతీరైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. మండల సమాఖ్య సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని, అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలస్థాయిలో కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శిక్షణపూర్తి చేసిన కృషి సఖీలకు సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల నుంచి 30మంది ప్రసిద్ధి గ్రూపు



సభ్యులను ఎంపిక చేసి, మారీ స్వచ్ఛందసంస్థ ద్వారా ఐదు రోజులపాటు శిక్షణ అందించారు. ప్రకృతి వ్యవసాయం అనేది రసాయన రహిత వ్యవసాయ విధానం. ఇందులో స్థానిక ఆవు జాతులను సమగ్రంగా వినియోగించడం, రైతు పొలంలోనే తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, దశపర్ణి వంటి జీవపదార్థాల వినియోగం ప్రధాన అంశాలు. ఈ విధానం ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడటం, నీటి నిల్వ సామర్థ్యం పెరగటం, పంటల వైవిధ్యం ప్రోత్సహించబడటం, జీవ వైవిధ్యం సంరక్షించబడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. జిల్లాలో మొదటి విడతగా 1875 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించగా, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ఈ విధానాన్ని అమలు చేసేందుకు జిల్లా వ్యవసాయ శాఖ ముందుకు వస్తుందని తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న కృషిసఖీలు, శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను రైతులకు ఎలా చేరవేయాలి, అలాగే భవిష్యత్తులో కృషి సర్కిల్ ద్వారా చేపట్టాల్సిన ప్రణాళికలపై వారికి స్పష్టమైన మార్గనిర్దేశం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోని, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి తంగ, వ్యవసాయ అధికారి శరత్ చంద్ర, డీఆర్డీఏ జిల్లా అధికారి వసంత, అసిస్టెంట్ డీఆర్డీఏ అధికారి నిరుద్దీన్, డీపీఎం నలిని, మారి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కార్యకర్తలు మారపాక వెంకటస్వామి, మల్కాపురం ప్రమోద్, రావుల రాజేందర్‌గౌడ్, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ చెవ్వ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 18 ప్రభాతవార్త :



మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేసిన వివిధశాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించిన పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, విద్యాశాఖ, మాస్టర్ ట్రైనర్‌లకు, పీఓ, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్‌లకు, జోనల్, రూట్ అధికారులకు, హెల్త్, అంగన్వాడీ టీచర్లకు, విద్యుత్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖతోపాటు ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు, అలాగే ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపైన విస్తృత కవరేజ్ ఇచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కృతజ్ఞతలు తెలిపారు.

## భార్య సర్పంచ్.. భర్త ఫీల్డ్ అసిస్టెంట్..!

బచ్చన్నపేట, డిసెంబరు 18 ప్రభాతవార్త :




బచ్చన్నపేట మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సోములు 2006నుంచి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన భార్య విజయ సర్పంచ్‌గా పోటీచేసి గెలుపొందింది. భార్యభర్తలు ఇద్దరు నిత్యం ప్రజలమధ్య ఉండే పోస్టుల్లో ఉండటంపై సేవ చేసుకునే భాగ్యం దక్కుతుందని హర్షంవ్యక్తం చేస్తున్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ముదిరాజ్‌సంఘం

రఘునాథపల్లి, డిసెంబరు 18 ప్రభాతవార్త : మొదటి విడత ఎన్నికల్లో గెలుపొందిన మండలంలోని మండల గూడెం గ్రామ నూతన పాలకవర్గాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ద్యాగాల రాజశేఖర్, కట్ల సదానందం, మండలగూడెం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఉత్తపు సత్యనారాయణ, ముప్పిడి లక్ష్మీనారాయణ, ద్యాగల మధుసూదన్, పెసరు ప్రేమలత, బొల్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హెరాల్డ్‌కేసులో కోర్టుతీర్పు చెంపదెబ్బలాంటిది

**- డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కోర్టు కొట్టివేయడం మోదీ, అమిత్‌షాలకు చెంపదెబ్బ లాంటిదని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మోదీ అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధంచేసి నిరసన తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి మాట్లాడుతూ ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ గానీ, అక్రమ ఆస్తుల గానీ లేవని కోర్టు స్పష్టం చేయడంతో బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై చేస్తున్న తప్పుడు కేసులు మరోసారి బహిర్గతమయ్యాయని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లపై కక్షసాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ ద్వారా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఈసీ వంటి రాజ్యాంగ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా మార్చిందని తీవ్ర విమర్శలు చేశారు. కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి, ఇలాంటి నిరాధార కేసులు పెట్టవద్దని హెచ్చరించడం బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠమన్నారు. అయినా కూడా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకమండలి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ-మండల అధ్యక్షులు, బీసీసెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీసెల్, సేవాదళ్, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీసభ్యులు, జిల్లా అధ్యక్షులు, డీసీసీ కమిటీ పీఏసీఎస్ చైర్మన్, కమిటీ సభ్యులు, పట్టణ వార్డు అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక - మానసిక దృఢత్వంపెంపు

**- విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 18 ప్రభాతవార్త : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్) హైదరాబాద్ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం 11వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం టార్చ్ రిలేను వెలిగించి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుండి కలెక్టర్ మార్చ్‌పాస్ట్ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మీట్స్‌కు వచ్చిన విద్యార్థులను అభినందించారు. జనగామ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు



నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు. ప్రిన్సిపాళ్లు, సిబ్బంది విద్యార్థులను సమర్థంగా చూసుకోవాలని, పీడీలు నిష్పక్షపాతంగా పోటీలను నిర్వహించాలని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పాల్గొనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. గురుకులాల నుండి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పూర్ణ ఆనంద్ వంటి ఆదర్శ వ్యక్తులను మార్గదర్శకులుగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ గురుకులాల నుండి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, నృత్యప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ జాయింట్ సెక్రటరీ బి.సక్రునాయక్, డాక్టర్ బి.విక్రమ్ (డీఎస్‌సీడీఓ), కే.జితేందర్ రెడ్డి (డీఐఈఓ), జి.శంకర్‌రెడ్డి (ఎంఈఓ), జనగామ, హెచ్.అరుణకుమారి (మల్టీజోన్-1 ఆఫీసర్, టీజీఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్), ఎస్.విద్యారాణి (జోనల్ ఆఫీసర్-5), పి.శ్రీనివాసరావు (ప్రిన్సిపల్), అలగోని నరసింహులు గౌడ్ (వైస్ ప్రిన్సిపల్), వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జి.శ్రీనివాస్ (పీడీ), డి.కిషన్ (పీడీ), అలాగే వివిధ కళాశాలల నుండి వచ్చిన పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన పాకాల ఆడిటోరియం పనులను వెంటనే ప్రారంభించాలి

**-బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్**

నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ఐదు కోట్ల నిధులతో 90 శాతం పనులు పూర్తి చేసి ఉన్న పాకాల ఆడిటోరియంను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,మాజీ మున్సిపల్ మంత్రివర్యులు కేటీ రామారావు సహకారంతో కోట్లాది రూపాయల నిధులను తీసుకురావడం జరిగిందన్నారు.అందులో భాగంగా కొన్ని అబివృద్ధి పనులను పూర్తి చేసి మరికొన్ని కార్యక్రమాలకు ఆనాటి మున్సిపాలిటీ పాలక మండలి చేత ప్రణాళిక రచించి తీర్మానాలు చేశారు. టియుఎఫ్ఐడిసి ద్వారా 42 కోట్లా నిధులను పట్టణంలోని అన్ని వార్డులలో సమగ్ర అభివృద్ధి కొరకు సిసి రోడ్లు ,డ్రైనేజీ ,లాంటి మోలిక సౌకర్యాలు కల్పించడానికి మరియు పార్కు, ఆడిటోరియం, వెజిటేబుల్ మార్కెట్,



ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ,మేజర్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు బస్తీధవకానలు లాంటి ,జంక్షన్ల అబివృద్ధి,సెంట్రీ లైటింగ్,లైబ్రరీ, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ కార్యక్రమాల కొరకు నిధులను కేటాయించడం జరిగిందన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రెండు సంవత్సరాలుగా నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతో పాటు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకుండా నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయ లబ్ధి పొందడానికి ఇష్టానుసారంగా గత మునిసిపాలిటీ చేసిన తీర్మాన పనులను కాకుండా తన సొంత ఏజెన్సీ కోసం కాంట్రాక్టు పనులు చేయించుకోవడంతో పాటు పనులను మారుస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా అదనంగా ఒక్క రూపాయి నిధులను కూడా నర్సంపేట మున్సిపాలిటీకి తీసుకురాలేదు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే పట్టణంలో ఇప్పటివరకు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ కమిషనర్, అధికారులు కలిసి ఏదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజకీయ లబ్ధి కోసం ఇష్ట రీతిన పనులను మార్చుకుంటూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.ప్రజలు కష్టపడి కట్టిన పన్నులను మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగించకుండా,కమిషన్ల కోసం వ్యక్తిగతంగా అభివృద్ధి పనులను పంచుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షులు,మాజీ మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్స్, మాజీ ఎంపీటీసీలు,పట్టణ పార్టీ బాధ్యులు,పట్టణ విలీన గ్రామాల ప్రతినిధులు,30 వార్డుల అధ్యక్షులు,పట్టణ మహిళా నాయకురాలు,మైనార్టీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మృతురాలు కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన 10వ వార్డు వాస్తవ్యులు వడ్లకొండ యశోద ఇటీవల మృతి చెందగా వారి భర్త,వడ్లకొండ స్వామి,కూతుర్లు,భూమిక, అరుంధతి, హార్పితలకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి,10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోటం రవికుమార్ ముదిరాజ్ 50 కిలోల బియ్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, ఆకులపెల్లి చేరలు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహకారంతో అద్భుతమైన అభివృద్ధి చేశారని,అంతర్గత రోడ్లకు 30లక్షల రూపాయలు,సీడిఎఫ్ నిధుల నుండి ఇస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా అయ్యప్పస్వామి దేవాలయానికి సింహద్వారం సొంత ఖర్చులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## ముగ్గురు సంతానం చట్టం రద్దుతో.. కలిసొచ్చిన అవకాశం..

**-అక్కల్ చెడ సర్పంచిగా భూక్య బుజ్జి సురేష్**

చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ముగ్గురు పిల్లలు కలిగి ఎంతో కాలంగా ఎన్నికల్లో పోటీ కోసం ఎదురుచూసిన ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడంతో ఎంతోమంది ఆశావాహులు సంతోషించారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ముగ్గురు సంతానం కలిగి ఉన్నటువంటి వారు అనర్హులుగా గతంలో చట్టం ఉన్న విషయం తెలిసిందే. అట్టి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ముగ్గురు సంతానం కలిగిన ఆశావాహులు మార్గం సుగమం అయింది. ఇందులో భాగంగానే మండలంలోని అక్కల్చెడ గ్రామానికి చెందిన భూకే సురేష్ ముగ్గురు సంతానం కలిగి ఉన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తన భార్య భూక్య బుజ్జి తో నామినేషన్ వేసి బరిలో నిలిచారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో భూక్య బుజ్జి సురేష్ కాంగ్రెస్ పార్టీ తరఫున 178 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ గెలుపుతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నూతన సర్పంచ్ భూక్య సురేష్ బుజ్జి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లకు రుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో 35వ మహా అన్నా ప్రసాద వితర




నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరకొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో 25వ మండల పూజ మహోత్సవ వేడుకలలో రాజతోత్సవ వేడుకలు ఏర్పాటులో 35వ రోజు మహా అన్నా ప్రసాద కార్యక్రమంలో దాతలు అందరూ పాల్గొనగా దివ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, దేవునూరి అంజయ్య, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ బృందం, చింతల వనజ కమలాకర్ రెడ్డి,సాయి సుమిత్ రెడ్డి, కాసాని రజిత, ఐలయ్య, రవికుమార్, ప్రియాంక, ధర్మ రావు పేట వాస్తవ్యులు అల్లం నేని రమాదేవి, ప్రకాష్ రావు, వర్షా, అఖిల్ రావు, కేత శారద, నాగేశ్వరరావు, మహాదేవ ఇండస్ట్రీస్ దేవ లీలా, దేవి సుదర్శన్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ విశ్వనాథ్ నాయక్, గోపికృష్ణ, మాలదార స్వాములు, ఇతర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో ఉప సర్పంచ్‌ల ఎన్నిక

చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త


చెన్నారావుపేట మండలంలో ఉప సర్పంచ్ల ఎన్నిక అధికారులు గురువారం చేపట్టారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న సర్పంచ్ ఎన్నికలు పూర్తికాగా ఆయా గ్రామాల్లో ఉపసర్పంచ్ ల ఎన్నిక కొనసాగించారు. ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు వేగవంతంగా చేపట్టారు. మండలంలో గ్రామాల వారిగా ఉప సర్పంచ్ల వివరాలు ఇలా ఉన్నాయి... పదహారుచింతల తండా గ్రామంలో ఉప సర్పంచ్ గా బానోతు రమేష్, అక్కల్ చెడ కక్కెర్ల రజిత, అమీనాబాద్ బండి హరీష్, బాపునగర్ జాటోతు వీరమ్మ, బోడమాణిక్య తండా భూక్య సునీత, బోజెర్వు పెద్ద బోయిన ఎల్లయ్య, చెన్నారావుపేట దొంతి శ్రీనివాస్, చెరువుకొమ్ము తండా కొర్ర మోహన్, ధర్మ తండా ధరావత్ బిక్షపతి, గొల్లభామతండా గుగులోతు నీలా, గొల్లపల్లి బానోతు సురేష్, జీడిగడ్డతండా భూక్య హరీష్, జల్లి మెరుగు బాబు, జోజుపేట నారాయణ తండా నాగోతు ఆరోగ్య స్వామి, కాల్నాయక్ తండా లావుడియా స్వామి, కందిగడ్డ తండా పాడ్య లీల, ఖాదర్ పేట చాపల మధుకర్, లింగాపురం అవంతి గోపతి, పాపయపేట లింగాల సారంగం,



పత్తినాయక్ తండ బానోతు చక్రు, పుల్లయ్యబోడు తండా తేజావత్ వాలియా, శంకరం తండా బోడ చందా, సూర్యపేటతండా ధరావత్ కవిత, తోపనగడ్డ తండా బాధావతు భీమ్లా, ఉప్పరపల్లి మంతుర్తి అన్వేష్, తిమ్మరాయిని పహాడ్ బానోతు రవిలు, ఎల్లాయిగూడెం పానుగంటి కొమురయ్య ఎన్నికయ్యారు. అలాగే కోనాపురం, లింగగిరిలో వాయిదా పడినట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థుల సామర్థ్యం పెంపొందించాలి

దుగ్గొండి,డిసెంబర్ 18,ప్రభాతవార్త



విద్యార్థుల సామర్థ్యం పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు.మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల్లో గురువారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్ళి పాఠాలు బోధించాలన్నారు.ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు చదుకుంటే ఉచిత విద్యా,మధ్యాహ్నం భోజనం,రావాణా సౌకర్యం,పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రభుత్వ విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు.విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొదించేవిధంగా చేయాలన్నారు.ఆటపాటల ద్వారా బోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా గంగాధరి రవీందర్

చిట్యాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త





చిట్యాల టౌన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గంగాధరి రవీందర్ ను నియమించినట్లు మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి తెలిపారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో గంగాధరి రవీందర్ ను నియమించినట్లు తెలిపారు. టౌన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గంగాధరి రవీందర్ ను ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ కండువా కప్పి ప్రశంసించారు. తన సేవలను గుర్తించి కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు నియమించడానికి కృషిచేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ కు మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, యూత్ అధ్యక్షుడు అరకొండ కుమార్ కు జిల్లా, మండల నాయకులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, తిరుపతి, కొక్కుల సదానందం, క్యాతం మార్కండేయ, కొక్కుల రమేష్, ఆరేపల్లి నరసింహ రాములు, కిషన్, బుర్ర రాజ్ కుమార్, అల్లం రాజు, నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బంగ్లా పల్లి గ్రామానికి చెందిన గౌడ సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న టేకుమట్ల మండల మాజీ ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి సమ్మక్క పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టేకుమట్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎంపీ ఓ గౌడ సురేష్ తల్లి సమ్మక్క కాగా ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అనంతరం శవయాత్రలో టేకుమట్ల మండలం మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పాడె మోశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## పర్సనల్ మేనేజర్‌ను సన్మానించిన నాయకులు

భూపాలపల్లి,డిసెంబర్18, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాకు బదిలీపై వచ్చిన పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్‌ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు, బ్రాంచి కార్యదర్శి బాషనపల్లి కుమారస్వామి, ఫిట్ కార్యదర్శి అన్నాడి మల్లారెడ్డి, శ్రీనివాస్, శివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పర్సనల్ మేనేజర్‌ను సన్మానించిన నాయకులు

భూపాలపల్లి,డిసెంబర్18, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాకు బదిలీపై వచ్చిన పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్‌ను సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కేంద్ర కమిటీ నాయకులు, బ్రాంచి కమిటీ నాయకులు పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య, రత్నం సమ్మిరెడ్డి, కొలిపాక నర్సింగరావు, బొద్దు అశోక్, సోతుకు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఏను కలసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు

భూపాలపల్లి, డిసెంబర్18, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. మొగుళ్లపల్లి మండల మాజీ జడ్పీటీసీ, పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, మొగుళ్లపల్లి గ్రామ వార్డు సభ్యులు, శాయంపేట మండలం గోవిందాపూర్ గ్రామ సర్పంచ్ దాసి స్వాతిశ్రావన్‌కుమార్, ఉప సర్పంచ్ నూనె దివ్య తిరుపతి కలవటం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపొందిన వారిని శాలువా కప్పి సన్మానం చేశారు.

## ఎస్టేట్ ఆఫీసర్‌ను కలసిన భూనిర్వాసితులు

భూపాలపల్లి, డిసెంబర్18, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్‌గా బదిలీపై వచ్చిన రాజును గురువారం కేటికే ఓసీపీ 02 భూనిర్వాసితులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. మణుగూరు నుండి బదిలీపై వచ్చిన ఎస్టేట్ ఆఫీసర్ రాజును నిర్వాసితులు బుర్ర రమేష్‌గౌడ్, బుర్ర మనోజ్, బుర్ర సాయి, సెగ్గెం శంకర్, ఇస్లావత్ సమ్మయ్య కలవటం జరిగింది.

## జిల్లాలో 84.21 శాతం పోలింగ్

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త,

డిసెంబరు 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన పంచాయితీ ఎన్నికల్లో 84.21శాతం పోలింగ్ నమోదైంది. మూడు విడతల్లో జిల్లాలో నిర్వహించిన ఎన్నికల్లో మొదటి విడతలో 83.59 ,రెండో విడతలో 85.25, మూడో విడతలో 84.02 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలో మొత్తం 2,88,470 మంది ఓటర్లు ఉండగా 2,42,929 మంది ఓటర్లు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జంట హత్యల కేసులో నిందితునికి పదేళ్లు జైలు శిక్ష

రేగొండ డిసెంబర్ 18 ప్రభాతవార్త :

జంట హత్యల కేసులో నిందితునికి పదేళ్లు జైలు శిక్ష విధిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెషన్ కోర్ట్ ప్రిన్సిపుల్ జడ్జ్ సిహెచ్ రమేష్ బాబు గురువారం తీర్పునిచ్చారు. రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి కంచరకుంట్ల రాజు 2024 జనవరి 4వ తేదీన మానసికంగా బాధపడుతూ అందుకు తన తల్లి కంచరకుంట్ల హైమా, భార్య సరితలు మంత్రాలు చేయించారు అనే అనుమానంతో అర్ధరాత్రి ఇంటి వద్ద గొడవకు దిగాడు. ఈ క్రమంలో రోకలి బండతో తల్లి తలపై బాధడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందుతుంది. తల్లి కేకలు విని పక్కింటి నివాసి అయిన కూకంటి లలిత ఆపే ప్రయత్నం చేయగా ఆమెపై కూడా దాడి చేస్తాడు. లలిత చికిత్స పొందుతూ మృతి చెందుతుంది. ఈ జంట హత్యల కేసులో పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్క ఆధారాలతో చార్జెస్ షీట్ చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శ్రీనివాస్ వాదనలు వినిపించినట్లు తెలిపారు. వాదనలు విన్న జిల్లా సెషన్స్ కోర్ట్ జడ్జ్ రమేష్ బాబు నిందితుడిని దోషిగా నిర్ధారించి అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ కేసు దర్యాప్తులో డిఎస్పి సంపత్ రావు పర్యవేక్షి ంచగా, సీఐలు వేణు చందర్, మల్లేష్, కరుణాకర్ రావు, ఎస్సైలు ఎన్ శ్రీకాంత్, కే రాజేష్, సి డి ఓ జ్యోతి కీలకంగా పని చేసినందుకు జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకేత్ వారిని అభినందించారు. ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని చట్టం ముందు ఎవరు తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమలగిరి సర్పంచ్

రేగొండ డిసెంబర్ 18 ప్రభాతవార్త :



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండలంలోని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుదర్శన్ కు శాలువా కప్పి సన్మానించారు. ముందుగా సుదర్శన్ ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావుకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్ల మధుసూదనారెడ్డి, వార్డు సభ్యులు పైనాల సవిత శ్రీను, గడ్డం రూప్సీ సురేష్, బక్కతట్ల సతీష్, ఇండ్ల రాధా రాజయ్య, పాలడుగుల మల్లయ్య, మండల తిరుపతి, మల్యాల కొమురయ్య, మహమ్మద్ అఫ్రోజ్, మేదరి ప్రశాంత్, మచ్చిక వేణు, మూలగుండ్ల సాంబ రెడ్డి, గుండారపు భాస్కర్ రెడ్డి, గంగాధరి తిరుపతి, మేదరబోయిన శివ, పరికరాల క్రాంతి, సిరంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంపల్లిలో షార్ట్ సర్క్యూట్ తో పూరిగుడిసె దగ్ధం

టేకుమట్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో కట్ల రమేష్ కు చెందిన పూరిగుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వల్లదగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు కట్ల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అకస్మాత్తుగా మంటలు చెలరేగాయని, మంటల్లో నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, ఇంట్లోని ఫర్నిచర్, 50వేల రూపాయల నగదు దగ్ధమైనట్లు బావితుడు కట్ల రమేష్ బోరు నా విలపిస్తూ తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల సుమారుగా 2 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపారు. కాగా పూరి గుడిసె దగ్ధమవడంతో బాధిత కుటుంబం నిరాశ్రయులు అయ్యారని,తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మానుకోటలోనే రైల్వే డిపో

**-ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్18,(ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహబూబాబాద్ జిల్లాకు రైల్వే మెగా మెయింటనెన్స్ డిపోను మంజూరు చేయగా ఇటీవల ఇతర జిల్లాకు తరలుతుందని అపోహ పడ్డారని అలాంటిది ఏమి లేదని మహబూబాబాద్ లోనే నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ తెలిపారు. గురువారం జిల్లా అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే మెగా మెయింటనెన్స్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం అనేక ప్రయత్నాలు చేశామని రైల్వే శాఖ ఉన్నతాధికారులను కలిసి మాట్లాడడం జరిగిందని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వేం నరేందర్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రహస్యంగా భూసర్వేలు నిర్వహించి అనంతరం శివారులో 409ఎకరాల్లో సర్వే చేయించి సర్వే వివరాలను రైల్వే జోనల్ మేనేజర్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. రైల్వే డిపో ఎక్కడకి తరలిపోదని అవసరమైన సందర్భాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అఖిలపక్షం తరుపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు విజయసారథి, సాదుల శ్రీనివాస్, మైన శ్రీనివాస్, గౌని ఐలయ్య, గణపురపు అంజయ్య, పీరయనయ, సుధాకర్, ఎల్లయ్య, భీమానాయక్, రమేష్‌నాయక్, కొత్తపల్లి రవి, దార్ల శివరాజ్, టిడిపి నాయకుడు ప్రేమ్‌చంద్‌వ్యాస్, అజయ్‌సారథి, ఖలీల్, ఎడ్ల రమేష్, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, పెరుగు కుమార్, రేపల్లి నవీన్, వెంకన్న, మధు, చైతన్య, సాంబలక్ష్మి, పాపయ్య, మనోజ్, సాయికుమార్, భీమానాయక్, సూర్యప్రకాష్, దేవేందర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, రవాణా చేయు సందర్భాల్లో వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు, తహశీల్దారు, ఎంపిడివోలు తనిఖీ చేయాలన్నారు. పిల్లల మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని పిల్లలకు సరిపడ దుప్పట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. వసతి గృహాల్లో డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన, వేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి అనిల్‌కుమార్, డిఆర్డివో ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, నర్సింహమూర్తి, డిఏఓ విజయనిర్మల, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఎస్ఓ రమేష్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఫి**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్18,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ జిల్లా కోర్టుల్లో ఈ నెల 21న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులు ఎక్కువగా పరిష్కారమవడం వలన బాధితులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి షాలిని షాకెల్లి, అబ్కారిశాఖ సూపరింటెండెంట్ కిరణ్, జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, దీరజ్‌కుమార్, కృష్ణతేజ్, డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణ కిషోర్, జిల్లా పరిధిలోని అన్ని స్టేషన్‌ల సిఐలు, ఎస్సైలు, జిల్లా కోర్టు పరిపాలన అధికారి ప్రగడ క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారు

చిన్నగూడూరు, డిసెంబర్18,(ప్రభాతవార్త):



గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక శాతం ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపెల్లి అనిల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక పథకాలను పేద ప్రజలకు అందేలా కృషిచేసిందని తద్వారా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ఇక నుండి ఏ ఎన్నిక జరిగినా ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు ఉంటారని అన్నారు. చిన్నగూడూరులో అత్యధికంగా కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిచారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలం అందరం కృషి చేస్తామని అన్నారు.

## ఎంటిపి చట్టంపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్18,(ప్రభాతవార్త):

ఎంటిపి చట్టంపై అందరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో డియంహెచ్‌వో మాట్లాడుతూ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గర్భిణీస్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ, అబార్షన్ కోసం అర్హతలేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొనితెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియామకాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ మగ, ఆడ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్‌సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. అనంతరం డాక్టర్ శశి జ్యోత్స్న, డాక్టర్ జగదీశ్వర్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ సారంగం, నాగవాణిలు మాట్లాడారు. ఈ సమావేశంలో డాక్టర్ నాగేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్, శ్రావణ్, ప్రత్యూష, ప్రసాద్, శిరీష, వసుంధర, రాజు, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## పెండింగ్ బిల్లులను చెల్లించాలి

గార్ల, డిసెంబర్18,(ప్రభాతవార్త):



గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్‌సిడిసి సర్వే, పల్స్‌పోలియో, ఎన్‌డిటి, టిబి పారితోషికాలు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు చెల్లించే వరకు కొత్త సర్వేలు చేయమన్నారు. పాత బకాయిలు చెల్లించకుండా కొత్త సర్వేలు చేయించడం అన్యాయమని, గత జూన్ నెలలో ఎల్‌సిడిసి సర్వే పారితోషకాలు 25శాతం వచ్చాయని, గత ఒప్పందం ప్రకారం పెండింగ్‌లో ఉన్న బకాయిలు, పారితోషకాలు చెల్లించే దాకా కొత్త సర్వేలు చేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, రమాదేవి, హైమావతి, రత్తమ్మ, అరుణ, రవి, కౌసల్య, వీరమ్మ, మహేశ్వరి, రాణి, సుజాత, రాధిక, యశోద, అరుణ తదితరులు ఉన్నారు.

## ఎస్సైకి ప్రశంసా పత్రం అందించిన జిల్లా ఎస్పి

బయ్యారం, డిసెంబర్18,(ప్రభాతవార్త):



మండలంలోని రెండో విడత ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా విధులు నిర్వహించినందుకు బయ్యారం పోలీస్ స్టేషన్ నుండి ఎస్సై మైబూబికి గురువారం జిల్లా ఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పి శబరీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో తమకు ఇచ్చిన విధులలో ఎటువంటి ఆటంకాలు, సంఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులను తమ సిబ్బంది సహకారంతో నిర్వహించినట్లు ఎస్సై సంతోషం వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటిని కలసిన సర్పంచ్ ప్రవీణ్‌నాయక్

బయ్యారం, డిసెంబర్18,(ప్రభాతవార్త):

బయ్యారం మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొత్తపేట సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్‌నాయక్ విజయం సాధించారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటి అధ్యక్షులు మధుకర్‌రెడ్డిలతో కలిసి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా విజయం సాధించిన ప్రవీణ్‌నాయక్‌ను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన బాగా చేసి కొత్తపేట గ్రామ పంచాయతీని అభివృద్ధిలోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పథకంగా మార్చడం దుర్మార్గం

నెల్లికుదురు,డిసెంబర్18, ప్రభాతవార్త



కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు తీవ్రంగా ఖండించారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయాల్లో ఉపాధి చూపాలని పేదలు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు,దళితులు ఐక్యంగా వామపక్షాలు, ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై పోరాడి 2005 లో ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టం వలన గత మూడు దశాబ్దాలుగా కోట్లాదిమంది పేదలు, గిరిజనులు, దళితులు, వ్యవసాయ కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహదం చేసిందని అన్నారు. రాష్ట్రంలో పనులు లేక సుదూర రాష్ట్రాలకు వలసలు వెళ్లే దుస్థితిని ఉపాధి హామీ చట్టం కొంతవరకు నివారించగలిగిందన్నారు. ఈ చట్టాన్ని పట్టణాల్లో సైతం అమలు చేయాలనే డిమాండ్లు వస్తున్న క్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని ధ్వజమెత్తారు.

## తొర్రూరు వార్త

## రైతులకు యూరియా కష్టాలు ఉండవు

### యాప్ ద్వారా యూరియా పంపిణీ

### మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

నర్సింహులపేట:డిసెంబర్18



ఇకనుంచి రైతులకు యూరియా కష్టాలు ఉండవని నర్సింహులపేట మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ అన్నారు.గురువారం రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రబీసీజన్ నుండి రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియాను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైతుల ఆధీనంలో ఉన్న భూమి విస్తీర్ణాన్ని బట్టి మూడు నుండి నాలుగు సార్లు స్లాట్ బుకింగ్ ద్వారా ఎరువులు పొందే అవకాశం ఉందన్నారు.మండలంలోని రైతులు ఈనెల 20వ తారీకు నుండి యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఎరువుల దుకాణాలు,సహకార సంఘాల నుండి 24 గంటలలో యూరియాను పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మోనిక,కళ్యాణి,రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

చిట్యాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ మాజీ టౌన్ అధ్యక్షుడు పాండ్రాల వీరస్వామి తండ్రి నరసయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య లు పరామర్శించి, ఓదార్చారు. నరసయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, వార్డు సభ్యులు జెట్టి కుమారస్వామి, పుల్ల నిర్మల సతీష్, నాయకులు బైరం భద్రయ్య, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, శివాజీ, శ్రీనివాస్, బుర్ర రఘు, నేపాలి రాజేష్, నాగరాజు, గుండు నగేష్, సోషల్ మీడియా వారియర్ సుస్రుత్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసిన సర్పంచ్ లు

చిట్యాల (మొగుళ్ళపల్లి) డిసెంబర్ 18 ప్రభాతవార్త:

మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి సర్పంచ్ జోరుక సదయ్య, ఉప సర్పంచ్ దిండిగాల సత్యనారాయణ ,వార్డు సభ్యులు గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట వార్డు సభ్యులు , నాయకులు బోయిన స్వామి, కట్ల దివాకర్ రెడ్డి, గుండారపు రాజు, గాదం ఐలయ్య, ఆకినపల్లి చిరంజీవి, సోమసాని రమేష్, మహమ్మద్ తాజుద్దీన్, రేలా రమేష్, మండ మధుకర్, బండి కుమార్, స్వామి, ఉడుత భాస్కర్, దురిశెట్టి సతీష్, మామిండ్ల ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## మరో ప్రాణానికి ఊపిరిపోద్దాం..

### - అవయవ దాన అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :




సమాజంలో అవయవదానంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా గురువారం యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో అవయవ దానం గురించి విద్యార్థుల్లో ఉన్న భయాలను, అపోహలను తొలగించాలనే ఉద్దేశ్యంతో అవయవ దాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక సేవకులు తోట పూర్ణచందర్‌రావు, మాట్లాడుతూ అవయవదానం అనేది అవసరంలో ఉన్న వ్యక్తికి మరొకరి అవయవాలు లేదా కణజాలాన్ని మానవీయతతో బహుమతిగా అందించే గొప్పసేవగా వివరించారు. ప్రస్తుతం కిడ్నీలు, గుండె, కాలేయం వంటికీలక అవయవాలకోసం వేలాదిమంది ఎదురు చూస్తున్నారని, అయితే ఆ నిరీక్షణలోనే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవయవదానం అధ్యక్షులు కె.మల్లారెడ్డి మాట్లాడుతూ, అవయవాల కొరత కారణంగా ప్రతిరోజూ అనేక ప్రాణనష్టాలు సంభవిస్తున్నాయని, దాంతో కుటుంబాలు తీవ్రమైన శోకంలో మునిగిపోతున్నాయని వారు స్పష్టం చేశారు. ఒకే ఒక్క అవయవ దాత ద్వారా ఎనిమిది మంది వరకు ప్రాణాలు రక్షించవచ్చని, కార్నియా, చర్మం వంటి కణజాల దానం ద్వారా మరెందరికో జీవన నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు. కామర్స్ విభాగాధిపతి డా.బి.ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు అవయవ దానంపై అవగాహనను సమాజమంతటా విస్తరించేందుకు కృషి చెయ్యాలి అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.అజ్మీరా రమేష్ మాట్లాడుతూ ఎవరో ఒకరు జీవించడానికి జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించడానికి మీరు కారణమవ్వండి – అవయవ దాతగా మారండి అనే భావ ప్రధాన సందేశంతో సదస్సు ముగిసింది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు భారతి, అడ్వకేట్ కె.సుశీల డా.ఏ. సురేష్, డా.కె.సోమశేఖర్, డా.ఎం. గిరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బానోత్‌సంపత్‌కుమార్

నర్మెట, డిసెంబరు 18 ప్రభాతవార్త :



ఇసుక బాయితండా టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బానోత్ సంపత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సర్పంచి రాముని శివరాజ్ గుప్తా, బానోత్ అనిత మంగనీయ్యల ఆధ్వర్యంలో గురువారం కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భానోత్ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ కళ్యాణి, కోశాధికారిగా బానోత్ రాజులతోపాటు సభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ బానోత్ రాములు, మాజీ ఉపసర్పంచ్ బానోతు హరిలాల్, మాజీ అధ్యక్షుడు ధరావత్ లాలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సిరికొండను కలిసిన నూతన సర్పంచ్, వార్డు సభ్యులు

చిట్యాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మండలంలోని తిరుమలాపురం నూతన సర్పంచ్, వార్డు సభ్యులు , పార్టీ శ్రేణులు గురువారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ని మర్యాదపూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన జన్నె సురేష్, ఉప సర్పంచ్ నల్ల అశోక్, వార్డు సభ్యులు దాసరపు సురేష్, కుర్రి సుమత, నల్ల పద్మ, గద్దల మోనిక, జన్నె రమేష్, తదితరులు కలవగా వారికి అభినందనలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు చింతల రమేష్, చేరాల సదానందం, కానుగుల కొమురయ్య, శంషాద్దీన్, చక్రపాణి, భిక్షపతి, నల్ల నవీన్, జనార్దన్, ఒదేలు, సాగర్, సతీష్, కుమారస్వామి, జగదీష్, భాను, రాకేష్, అన్వేష్, అల్లి పాషా, కుమార్, ఆనందం పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిటిసి లు

చిట్యాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ మాజీ టౌన్ అధ్యక్షుడు పాండ్రాల వీరస్వామి తండ్రి నరసయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న చేనేత ఐక్య వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ లు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బట అనిల్ , కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్ లు పరామర్శించి, ఓదార్చారు. నరసయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి వెంట వార్డు సభ్యుడు అల్లం అనూష రాజు, బండి రాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉయ్యాల రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవా**

కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నూతనంగా గెలిచిన సర్పంచులు, పాలకవర్గాలు ప్రభుత్వ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రమేష్ చందర్ రెడ్డి కోరారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులను గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్లే పల్లె పోరులో మళ్లీ కాంగ్రెస్ కు ప్రజల మద్దతు లభించిందని అన్నారు. పార్టీ మద్దతుతో గెలిచి ఓటమిపాలైన అభ్యర్థులు ఏమాత్రం అధైర్యపడొద్దన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, వారంతా ప్రజాసేవకు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్



కొమ్మాలు, గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత, వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, నాయకులు రసూల్, రమణారెడ్డి, శివరాత్రి సంపత్, బోయినపల్లి సతీష్ రావు, ఓర్సు రాజేందర్, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.




## దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవా**

మాజీ సర్పంచ్, ఆదివాసి బిడ్డను కులం పేరుతో దూషించిన గిరిజనేతర వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈనెల 11న ఆదివాసి బిడ్డ పూనెం యాకయ్య ను గ్రామానికి చెందిన కొందరు గిరిజనేతరులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడానికి యత్నించి భయభ్రాంతులకు గురి చేశారని, మద్యం మత్తులో అనుచితంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. ఈ వ్యక్తులపై వెంటనే పోలీస్ యంత్రాంగం విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లేకుంటే తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో బొల్లి సారయ్య, పడిగే మంగయ్య, పూనమ్ ఎర్రయ్య, కొట్టం వజ్జయ్య, వాసం సునీల్, బత్తుల రామన్న తదితరులు పాల్గొన్నారు.

# చిట్ ఫండ్ కంపెనీ డిపాజిట్ లకు చిల్లు.

**అడ్డగోలిగా విత్ డ్రాలు..**
**ఏకంగా 3.50 కోట్లకు ఎసరు..**
**.ఇష్టం వచ్చినట్లు డిస్ట్రిక్ట్ రిజిస్టార్ తీరు**
**విత్ డ్రా సభ్యుల వివరాలు గోప్యం**
**5 ఏండ్ల కింద దరఖాస్తు చేసుకున్న డబ్బులు ఇచ్చే నాధుడు లేదు....**

**హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 18..హన్మకొండ**

జిల్లాలో చిట్ ఫండ్ ల బాగోతం విధితమే. ఎంతో కష్టం తో భవిష్యత్ కోసం రూపాయి, రూపాయి పోగుచేసుకొని చిట్ ఫండ్ లో డబ్బులు దాచుకుంటే దాదాపు అన్ని చిట్ ఫండ్ కంపెనీ లు సభ్యులకు తోకరా ఇచ్చిన సంగతి నగర ప్రజలకు తెలిసిందే.ఇప్పుడు ఇదే చిట్ ఫండ్ కంపనీలు ఒక కొత్త మార్గం ఎంచికున్నారు.ఒక కొత్త చిట్టీ స్థానం లో కొంత నగదు చిట్స్ రిజిస్టర్ కార్యాలయం లో డిపాజిట్ చేస్తారు.అట్టి డబ్బులు చిట్స్ కంపెనీ దివాలా తీస్తే చిట్టి సభ్యులకు ఏంతో కొంత న్యాయం చేయచ్చు.గత 5సంవత్సరాలనుండి హన్మకొండ జిల్లాలో ఎన్నో చిట్ ఫండ్ కంపెనీ లు మూత పడ్డాయి.అందులో ఒక ప్రముఖ చిట్ ఫండ్ యాజమాన్యం ఎలగైన డిపాజిట్ డబ్బులు ఛేజిక్కిచ్చు కోవాలి అని మాస్టర్ ప్లాన్ వేసింది.

**చిట్ సభ్యులకు బదులు కొత్త వారికి చోటు...**

. అస్సలు చిట్టి సభ్యులు కానీ వారిని చిట్టి సభ్యులుగా చిత్రికరించి డబ్బులు డ్రా చేస్తున్నారు అని విమర్శలు వెలువెత్తు తున్నాయి.చిట్ ఫండ్ కంపెనీ లో పనిచేసే ఉద్యోగులు పేర్లు పెట్టి ఎకంగా 3.50 కోట్లు విత్ డ్రా చేసినట్లు సమాచారం.గురువారం వార్త ప్రతినిధి హన్మకొండ డిస్టిక్ రజిస్టర్ బి. ప్రవీణ్ కుమార్ ను వివరాలు అడిగితే తలా తోక లేని పేర్లు చెప్పి కార్యాలయం నుండి వెళ్లి పోయారు.అట్టి చిట్ ఫండ్ కంపెనీ కి సంబంధించిన డిపాజిట్ డబ్బులు దాదాపు 13 కోట్లు ఉన్నాయని ఒక్కసారి, లేదు 8కోట్లు అని మరోసారి పొంతన లేకుండా సమాధానం చెప్పారు. బుధవారం 37 మంది సభ్యులకు డబ్బులు ఇచ్చినట్లు తెలుపగ, చిట్ రిజిస్టర్ మాత్రం 25 మందికి ఇచ్చినట్లు తెలిపారు.

**పొంతన లేని సమాధానం.**

.జిల్లా రీజస్టర్, చిట్ రిజిస్టర్, ఒక రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉద్యోగి ముగ్గిరి మధ్య పొంతన లేని సమాధానం చెప్తున్నారు. మొత్తం 53 మంది సభ్యులు ధరకాస్తూ చేసుకున్నారు. అందులో 37మంది సభ్యులు నగదు తీసుకున్నా రని మిగిలిన 16మందికి ఇస్తున్నట్లు వారు తెలిపారు.

**25 లక్షల చిట్టి మొత్తం కట్టిన డబ్బులు ఇవ్వలేదు..**

" 2018 లో 25 లక్షల చిట్టీ కట్టి డబ్బులు మొత్తం కట్టిన నాకు చిట్ ఫండ్ కంపెనీ యాజమాన్యం చేతులెత్తేసింది అని, అప్పుడే దాదాపు 5సంవత్సరాలనుండి నుండి డిస్ట్రిక్ట్ రీజస్టర్ కారలయం చుట్టూ తిరుగుతున్న అని వాపోతున్నాడు.నన్ను కాదని వేరే వారికీ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించే మీకు కూడా ఇస్తాం అని ఇప్పుడు అనడం వెనుక అర్థం గమనార్హం.

అస్సలు వీళ్ళు ఎవరు..?. ఇటీవల 3 కోట్లు డబ్బులు డ్రా చేసిన వారు అస్సలు ఎవరినేది ప్రశ్న.కేవలం పేర్లు చెప్పి ఎలాంటి వివరాలు ఇవ్వకుండా సమాచారం దాచిపెట్టడం అస్సలు అంతు చిక్కని ప్రశ్న గా మారింది.వారి వివరాలు ఇలా ఉన్నాయి.1.బీరం ఏడుకొండలు2.అడలూరి మోహన్ రావు3.అజయ్ కుమా4.ఆదిలక్ష్మి ్మ5.అంకిరెడ్డి6.రమేష్7.మోడమ్ రవి8. మోతే రెడ్డి9. పేరాల విజయలక్ష్మి ్మ10. అనూ11. సుధాకర్12. రమేష్13. ప్రదీప్ చందర్14. ఆనంద్ కుమార్15. వడ్లకొండ శ్రీనివాస్16. లింగమూర్తి17. కుమార్18. రవీందర్19. శ్రీహరి20. శ్రీకాంత్ రావు21. దేవేందర్ రావు22. రివతి23. కళింగ రావు24. ప్రహబ్ది25. హిమబిందు.ఇలా కేవలం పేర్లు ఇచ్చి మిగిలిన సమాచారం దాచి పెట్టారు.దీంతో అందరికి విత్ డ్రా ల వెనుక ఏదో ఉందనే అనుమానం తలెట్టుతుంది.

## నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ

**డిసెంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**






:నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో భారీ ధర్నా జరిగింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ ధర్నాలో నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు.ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు; కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి ్మ సురేందర్; బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్; జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, ఎస్సీ సెల్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్, గుంటి స్వప్న, సమత, నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**ధర్మసాగర్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ హన్మకొండ,లైన్స్ క్లబ్ ఆఫ్ రుద్రా ఆధ్వర్యంలో పుస్తకాలు తెలుగు ఆంగ్లం డిక్షనరీలు విద్యార్థులకు ఉచితంగా గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు కిరణ్మయి సంన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగాలయన్స్ క్లబ్ బాధ్యులు రమణారెడ్డి శ్రీవారి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం లయన్స్ క్లబ్ ఉచిత పుస్తకాల వితరణ ద్వారా విద్యార్థుల ప్రగతికి సహకరిస్తుందని అందుకు విద్యార్థులు క్రమశిక్షణతో సర్వతో ముఖాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవిత సురేష్ రామకృష్ణ రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

డిసెంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :హనుమకొండ కు చెందిన ఆటో డ్రైవర్ మేకల రమేష్ కుమార్తె హర్షిణి వైద్య విద్యలో పీజీ రేడియాలజీ విభాగంలో సీటు సాధించిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం బాలసముద్రం



నందు గురువారం రోజున హర్షిణిని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు.జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని మేకల హర్షిణి నిరూపించింది. ఆటో డ్రైవర్ల పిల్లల విద్యాభివృద్ధికి, వ్యక్తిగత అవసరాలకు, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం రుణ సదుపాయాన్ని అందిస్తూ వారికి అండదండగా నిలుస్తోందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో వందల సంఖ్యలో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారని ఉపాధి కరువైందని విమర్శించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కుసుమ లక్ష్మి ్మ నారాయణ, త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ్, మడికొండ బాబు, జిలకర స్వామి, చీకటి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, మిట్టపెల్లి రమేష్, జేకే, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలి

### -జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్

మహబూబాబాద్ క్రైమ్, డిసెంబర్18, (ప్రభాతవార్త):




ప్రజా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి శబరీష్ అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులకు గురువారం సమావేశం ఏర్పాటు చేసి ప్రశంసా పత్రాలు, సిబ్బందికి రివార్డులు అంజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాలు, పోక్సో కేసులు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, ట్రాఫిక్, రెడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఎస్పీ సూచించారు. అదేవిధంగా సీసీటివి సర్వేలెన్స్, సిసిటిఎన్ఎస్ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ఉల్లంఘనలు, నంబర్‌ప్లేట్ లేని వాహనాలు, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తి నేరాలు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, జూదం, ఆర్థిక మోసాలు, భూవివాదాలు, శాంతిభద్రతలు, చట్టవ్యవస్థ సమస్యలు, రైతులకు సంబంధించిన యూరియా పంపిణీ వంటి అంశాల్లో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నిబద్ధతతో పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సర్పంచి ఎన్నికలు విజయవంతం

### కలెక్టర్ రాహుల్‌శర్మ నిరంతర పర్యవేక్షణతో విజయవంతంగా ముగిసిన పంచాయితీ ఎన్నికలు

### జిల్లాలో పంచాయితీ ఎన్నికల సక్సెస్‌లో కీ రోల్ పోషించిన రాహుల్‌శర్మ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 18:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించిన ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముగియడంతో అధికారయంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. జిల్లాలోని 248 గ్రామపంచాయితీల ఎన్నికలు విజయవంతంగా జరగడంలో కలెక్టర్ రాహుల్‌శర్మ ముఖ్యభూమిక పోషించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటినుంచి ఎన్నికలు జరిగేంతా వరకు ప్రతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన కలెక్టర్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు సక్సెస్ చేయడంలో సక్సెస్ అయ్యారు. జిల్లాలో కలెక్టర్‌గా భాధ్యతలు తీసుకున్న తరువాత సరస్వతి పుష్కరాల రూపంలో మొదటి ఛాలెంజ్‌ను ఎదుర్కోని సక్సెస్ అయిన కలెక్టర్ రాహుల్‌శర్మ పంచాయితీ ఎన్నికల రూపంలో ఎదురైన రెండో సక్సెస్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి సమన్వయం చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకున్నారు. గతంతో పోలిస్తే పోలింగ్‌శాతం తగ్గిన జిల్లాలోని 2,88,470 ఓటర్లు తమ ఓటును ప్రజాస్వామ్య బద్దంగా వినియోగించుకునేలా పోలింగ్‌లో కేంద్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి అంతే భద్రత నడుమ పోలింగ్ నిర్వహించేంత వరకు ప్రతిది కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులతో పర్యవేక్షిస్తూనే ఉన్నారు. దీంతో అక్కడక్కడ చెదురుముదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించిన పంచాయితీ ఎన్నికల్లో ఏవిడతలోను ఎన్నికల ప్రశాంతత దెబ్బతినకుండా పర్యవేక్షించిన కలెక్టర్ రాహుల్‌శర్మను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

# యూరియా పంపిణీలో పారదర్శకత

### - యూరియా బుకింగ్‌కోసం ప్రత్యేక మొబైల్‌యాప్
### - ఇంటినుంచే యూరియా బుకింగ్
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

యాప్ ద్వారా యూరియాని బుక్‌చేయడం ద్వారా రైతులకు యూరియా సాఫీగా





సమర్థవంతంగా అందుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి (డీలర్లు, ఎంఏఓలు, ఏడీఏలు, ఏఈఓలు, ఎఫ్‌పీఓలు, డీఏఓ, డీసీఓ, డీఎం-మార్క్‌ఫెడ్ తో) జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ విధానం, రైతుల నమోదు ప్రక్రియ, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా కేటాయింపులు, యూరియా పంపిణీలో పాటించవాల్సిన నియమ నిబంధనలపై విస్తృతంగా చర్చించి అన్ని స్టేక్‌హోల్డర్లకు స్పష్టత కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ యూరియా పంపిణీలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ లక్ష్యంగా యూరియా బుకింగ్ యాప్ దోహదపడుతుందన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి జిల్లాలో యూరియా అమ్మకాలు పూర్తిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే జరగాలని, ఆఫ్‌లైన్ ద్వారా యూరియా అమ్మకాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. జిల్లాలోని ప్రతీయూరియా విక్రయకేంద్రంలో రైతు రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి అని యూరియాపొందే ప్రతీరైతుపేరు, ఆధార్‌నంబర్, మొబైల్‌నంబర్, పంట వివరాలు, యూరియా బుకింగ్ ఐడీని తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. రైతు రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం జరిగితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు యూరియా పొందాలంటే ముందుగా యూరియా బుకింగ్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని, జిల్లాపరిధిలో నమోదైన ఏ డీలర్ వద్దైనా రైతులు యూరియా పొందవచ్చన్నారు. రైతులపంట అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా పంపిణీ దశలవారీగా జరుగుతుందని తెలిపారు.

**- యూరియా బుకింగ్ యాప్ ముఖ్యాంశాలు..:**

యూరియా అమ్మకాలు పూర్తిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహిస్తారన్నారు. రైతుల ఆధార్ ఆధారిత నమోదు తప్పనిసరని, ఆర్వోఎఫ్ఆర్, నాన్‌పట్టా /ఎన్‌డీఎస్ భూముల వివరాలు కూడా యాప్‌లో నమోదు చేయాలన్నారు. రైతు వివరాల ధృవీకరణ అనంతరం ఓటీపీ ద్వారా మాత్రమే యూరియా జారీ చేయబడుతుందని ప్రతీడీలర్ ప్రత్యేక రైతు రిజిస్టర్ నిర్వహించి, రైతు వివరాలు, బుకింగ్ ఐడీ నమోదు చేయాలన్నారు. పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా పరిమితులు నిర్ణయించడం జరుగుతుందని, 0-1ఎకరానికి ఒక స్లాట్, 1-5ఎకరాలకు రెండుస్లాట్లు (15రోజుల విరామంతో), 5-20ఎకరాలు మూడుస్లాట్లు (ప్రతీ స్లాట్‌కు 15రోజుల విరామం), 20ఎకరాలకంటే ఎక్కువకు నాలుగు స్లాట్లు పీఏసీఎస్, ఎఫ్‌పీఓలు, మార్క్‌ఫెడ్, ఇతర సహకార సంస్థల ద్వారా యూరియా పంపిణీ కూడా ఇదేవిధానంలో జరుగుతుందన్నారు. యూరియా నిల్వలను జిల్లాలో అవసరాన్ని బట్టి సమతుల్యంగా పంపిణీ చేస్తారని యూరియా బుకింగ్ చేసిన 48గంటలలోపు రైతులు యూరియా తీసుకోవాలన్నారు. ఈసందర్భంగాకలెక్టర్ ఏఈఓలకు ప్రత్యేకంగా ఆదేశిస్తూ గ్రామస్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రైతులు యాప్‌ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ యూరియా బుకింగ్ యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని, రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లాలోని డీలర్లు, మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు), అసిస్టెంట్ డైరెక్టర్లు ఆఫ్ అగ్రికల్చర్ (ఏడీఏలు), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓలు) ప్రతినిధులు, జిల్లా సహకార అధికారి (డీసీఓ) జిల్లా మేనేజర్ - మార్క్‌ఫెడ్ (డీఎం-మార్క్‌ఫెడ్) పాల్గొన్నారు.

## కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఎన్నికల విజయానికి ప్రధాన కారణం

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గురువారం ప్రకటించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిబ్బందితో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా 950 మందికి పైగా పోలీసు సిబ్బంది విడత వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 4 చెక్‌పోస్టుల్లో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో, రహదారులపై బాంబ్ స్క్వార్డ్ టీములతో విస్తృతంగా నిఘా కొనసాగించామని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.8,400 నగదు, రూ.14 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి 107 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 139 కేసుల్లో 377 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.